# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...








సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 89 | పేజీలు : 08 | సోమవారం | 06-04-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## డిప్యూటీ స్పీకర్ స్వగ్రామంలోనే పూజలకు నోచుకొని శ్రీ"రామ"

# "చంద్ర" మూర్తి..!











### డ్రోన్లతో తనిఖీ చేస్తున్న పోలీసులు..

### చలో.. ఆకివీడు పిలుపుతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం..

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, ఆకివీడు : ఆకివీడు పెదపేట రామాలయం ఘటన రాష్ట్ర మొత్తం చర్చనీయాంశంగా మారింది. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు స్వగ్రామంలోనే శ్రీరామనవమి వేడుకల్లో జరిగిన కూటమి నేతలపై దాడి ఘటనలో ఇప్పటికే పోలీసులు 57 మందిపై కేసు నమోదు చేయగా 41 మందిని రిమాండ్ కు తరలించారు. మిగతా వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో పలు హిందూ,క్రైస్తవ సంఘాలు చలో ఆకివీడుకు ఏప్రిల్ 5న ఆదివారం పిలుపునివ్వడంతో పోలీస్ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. ఉదయం నుండి సుమారు 450 మంది పోలీసులు ఆకివీడు మండలంలో చెక్పోస్టులు, సరిహద్దు ప్రాంతాల్లో విస్తృతస్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆకివీడులో బయట వారిని రానిచ్చేది లేదని, 144 సెక్షన్, పోలీస్ 30 యాక్ట్ అమల్లో ఉన్న



# పిక్చర్ అభీ బాకీ హై..

### సొంత పార్టీ నేతలకు రాఘవ్ చద్దా స్ట్రాంగ్ కౌంటర్

- సొంత పార్టీ నేతల విమర్శలపై స్పందించిన ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా
- పంజాబ్ సమస్యలు ప్రస్తావించలేదన్న ఆరోపణలను ఖండించిన ఎంపీ
- రాజ్యసభలో మాట్లాడిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్
- తనపై ఒక పథకం ప్రకారం దాడి జరుగుతోందని ఆరోపణ
- "పిక్చర్ అభీ బాకీ హై" అంటూ సహచరులకు హెచ్చరిక



### సమయం ఆసన్నమైంది


2

- కేరళ యువతకు సరైన ఉద్యోగాలు లేవు
- ఫలితంగా గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్నారు
- ఇకపై అలాంటి అవసరం రాకుండా కేరళను అభివృద్ధి చేస్తాం
- కున్నతునాడు నియోజకవర్గంలో అమిత్ షా వ్యాఖ్యలు

# మా వాడిని రక్షించాం..

### అమెరికా సైనిక చరిత్రలోనే సాహసోపేతమైన రెస్క్యూ: ట్రంప్

- ఇరాన్‌లో కూలిన ఫైటర్ జెట్ రెండో పైలట్‌ను రక్షించిన అమెరికా
- సైనిక చరిత్రలోనే ఇది అత్యంత సాహసోపేతమైన ఆపరేషన్ అని ట్రంప్ వెల్లడి
- శత్రువుల కళ్లుగప్పి పర్వత ప్రాంతాల్లో భారీ ఆపరేషన్ నిర్వహించిన సైన్యం
- ఒక పైలట్‌ను రక్షించినా రెండో ఆపరేషన్ కోసం రహస్యంగా ఉంచిన వైనం
- పైలట్‌ను పట్టిస్తే ఇరాన్ 60,000 డాలర్ల రివార్డు ప్రకటించిన నేపథ్యంలో ఈ రక్షణ



హైదరాబాద్ పల్స్,డెస్క్
ఇరాన్‌లో కూలిపోయిన అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్ ఫైటర్ జెట్‌లోని రెండో పైలట్‌ను కూడా విజయవంతంగా రక్షించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. అమెరికా సైనిక చరిత్రలోనే ఇది అత్యంత సాహసోపేతమైన సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్లలో ఒకటని ఆయన అభివర్ణించారు.దాదాపు రెండు...తరువాయి 2 లో

## భారత్ దాడి చేస్తే ఊరుకోం..

### కోల్‌కతాపై విరుచుకుపడతామన్న పాక్ మంత్రి

- భారత్‌పై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తీవ్ర వ్యాఖ్యలు
- భారత్ సైనిక చర్యకు పాల్పడితే కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరిక
- భారత్ ఒక 'ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్' ప్లాన్ చేస్తోందని నిరాధార ఆరోపణలు
- రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరికలకు ప్రతిస్పందనగా పాక్ మంత్రి వ్యాఖ్యలు



హైదరాబాద్ పల్స్,డెస్క్
తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కుదేలవుతూ, ఆకాశాన్నంటుతున్న గ్యాస్ ధరలతో సతమతమవుతున్న పాకిస్థాన్, మరోసారి భారత్‌పై తన అక్కసు..తరువాయి 2 లో

## ఆ ఐదు తీర్మానాలు పరిష్కరించాల్సిందే



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్
సింగరేణి సంస్థ గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం అవగాహన లేకపోవటం సిగ్గుచేటని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కార్మికుల మీద ప్రేమతో సంస్థను కాపాడుకుంటూ ముందుకు తీసుకెళ్లాలన్న సోయి ప్రభుత్వానికి లేదన్నారు. పార్టీలు ఏవైనా సరే అందులో ఉండే ట్రేడ్ యూనియన్లు మాత్రం కార్మికుల కోసమే మాట్లాడాలని కవిత హితవుపలికారు. జెండాలన్నీ పక్కన పెట్టి కార్మికుడికి మంచి చేయటమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం ముగింపు సందర్భంగా కవిత మాట్లాడారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ..'సింగరేణిపై రేవంత్ సర్కార్‌కు అవగాహన లేదు...

## భూములు దోచుకుంటున్నారు

ఎంపీ ఈటల



2

వరంగల్,హైదరాబాద్ పల్స్
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు.ప్రైవేటు వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ భూములు దోచుకుంటున్నారు: ఎంపీ ఈటలతెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు- 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు...

## కోపం ఉంటే నాపై చర్యలు తీసుకోండి..

### హుజూరాబాద్ ప్రజలను శిక్షించకండి: పాడి కౌశిక్ రెడ్డి




హైదరాబాద్ పల్స్,హైదరాబాద్ 2
హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డును రద్దు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. అయినా హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుంచి వచ్చే చెత్త మొత్తం మా హుజూరాబాద్ కు తీసుకురావడం ఎందుకు? మా ప్రజలు....

## ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుంది

- బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం
- బీజేపీ మహావిజయంతో ప్రజల్లో భరోసా పెరుగుతుంది: ప్రధాని మోదీ

హైదరాబాద్ పల్స్,డెస్క్
బంగాల్‌లో ఈసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుందన్నారు. కూచ్ బెహార్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, టీఎంసీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ఇతర ప్రాంతాల వారికి ఉపాధి కల్పించిన బంగాల్‌ను టీఎంసీ సర్కార్ వలసలకు కేంద్రంగా మార్చిందని దుయ్యబట్టారు....తరువాయి 2 లో



2

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక



# భారత్ దాడి చేస్తే ఊరుకోం..

మొదటి పేజీ తరువాయి

వెళ్లగక్కింది. భవిష్యత్తులో భారత్ తమపై ఎలాంటి సైనిక చర్యకు పాల్పడినా, ఈసారి కోల్‌కతా నగరాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ చేసిన ఈ వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి."ఈసారి కూడా మమ్మల్ని బాధ్యులను చేసి, భారత్ ఏదైనా సైనిక చర్యకు దిగితే, మా తదుపరి లక్ష్యం కోల్‌కతానే అవుతుంది" అని ఆసిఫ్ స్పష్టం చేశారు. అంతేగాక భారత్ ఒక 'ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్' కోసం ప్రణాళికలు రచిస్తున్నట్లు తమ వద్ద నివేదికలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. "భారత్ తమ సొంత ప్రజలతో గానీ, లేదా పాకిస్థానీలతో గానీ ఒక నకిలీ దాడి చేయించి, కొన్ని మృతదేహాలను ఎక్కడో పడేసి, వారు ఉగ్రవాదులని, ఈ దాడికి పాల్పడ్డారని ప్రచారం చేసే అవకాశం ఉంది" అని ఆయన అన్నారు. అయితే, తన ఆరోపణలకు మద్దతుగా ఖవాజా ఆసిఫ్ ఎలాంటి ఆధారాలూ చూపించలేకపోయారు. భారత్ నుంచి ఎలాంటి దాడి జరిగినా తమ స్పందన వేగంగా, పక్కా ప్రణాళికతో, నిర్ణయాత్మకంగా ఉంటుందని ఆయన గురువారం కూడా వ్యాఖ్యానించారు.ఖవాజా ఆసిఫ్ చేసిన ఈ వ్యాఖ్యలు, భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన మునుపటి హెచ్చరికలకు ప్రతిస్పందనగా భావిస్తున్నారు. పొరుగు దేశం ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా, మునుపెన్నడూ లేనివిధంగా నిర్ణయాత్మకమైన జవాబు ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ గతంలో పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. గతేడాది ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య నాలుగు రోజుల పాటు తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన తాజా వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య మాటల యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేశాయి.

# డిప్యూటీ స్పీకర్ స్వగ్రామంలోనే పూజలకు నోచుకోని శ్రీ"రామ" "చంద్ర" మూర్తి..!

మొదటి పేజీ తరువాయి

నేపథ్యంలో సభలు,సమావేశాలు, ర్యాలీలకు అనుమతి లేదని డిఎస్పి రఘువీర్ తెగేసి చెప్పారు. ఎవరైనా నిబంధనను మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడమే కాకుండా, డ్రోన్ కెమెరాల సహాయంతో క్షుణ్ణంగా ప్రతిదీ పరిశీలిస్తున్నారు.కైకలూరులో ప్రముఖ నటి, హిందూ సంఘానికి చెందిన కరాటే కళ్యాణి పోలీసులు లాడ్జిలో నిర్బంధించినట్టుగా ఆమె సోషల్ మీడియాలో ప్రకటన విడుదల చేశారు. ఆకివీడు రామాలయంలో దండ వేసి తీరతామని కరాటే కళ్యాణి ప్రకటన ఇచ్చిన నేపథ్యంలో నిన్న రాత్రి కైకలూరులో లాడ్జిలో బస చేయగా, కొంతమంది పోలీసులు వారిని బయటికి రానివ్వకుండా హౌస్ అరెస్ట్ చేశారని వివరించారు. కళ్యాణి తో పాటు పలువురు హిందూ సంఘాలు నేతలు హౌస్ అరెస్ట్ చేశారు.

# సమయం ఆసన్నమైంది

మొదటి పేజీ తరువాయి

కేరళలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం ఊపందుకుంది. ఈ అసెంబ్లీ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తును మెరుగుపరచడానికేనని కేంద్ర హోంమంత్రి అమిత్? షా వ్యాఖ్యానించారు. 2014 లోక్?సభ ఎన్నికల తర్వాత కేరళలో ఎన్?డీఏ ఓట్లు పెరిగాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇది అనువైన సమయమని పేర్కొన్నారు. అయితే, కేరళలో ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు తమకు మద్దతు అవసరమని షా నొక్కి చెప్పారు. ఎర్నాకుళం జిల్లా కున్నతునాడు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న షా, ఈ మేరకు వ్యాఖ్యానించారు.మరోవైపు ముఖ్యమంత్రి పినరయి విజయన్?పై అమిత్? షా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ మార్క్సిస్ట్? నాయకుడు పేర్లు మార్చే స్టార్టప్?ను ప్రారంభించారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కేంద్ర నిధులతో చేపట్టిన అన్ని ప్రాజెక్టుల పేర్లు మార్చి, వాటి ఘనతను తన ఖాతాలో వేసుకుంటున్నారని ఆరోపించారు. "ప్రధాని మోదీ ప్రతి పేద వ్యక్తికీ 5 కిలోల బియ్యాన్ని అందిస్తున్నారు. అలాగే, జాతీయ రహదారి 66 నిర్మాణానికి అయ్యే ఖర్చులో 100 శాతాన్ని మోదీనే భరిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి విజయన్ భారీ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. అదేవిధంగా, జాతీయ ఆరోగ్య మిషన్ కోసం ప్రధానమంత్రి మోదీ రూ. 600 కోట్లు పంపిస్తున్నారు, కానీ అక్కడ ఫొటోలు పెట్టుకోవడానికి స్థలం లేదన్న సాకుతో దాన్ని మూసివేశారు. నిన్న రాహుల్ గాంధీ వచ్చి పెట్రోల్ ధరలు పెరిగాయని అన్నారు. కానీ అది కేరళలో కాదు, పాకిస్తాన్‌లో" అని షా వ్యాఖ్యానించారు.మరోవైపు, తిరువనంతపురం బహిరంగ సభలోనూ అమిత్ షా మాట్లాడారు. ఈ సారి కేరళలో తమ ప్రభుత్వాన్నే ఏర్పాటు చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేరళలో ఎల్?డీఎఫ్?, యూడీఎఫ్ ఎవరు కూడా ప్రజలకు మంచి చేయలేదని, వారంతా అవినీతికి పాల్పడ్డారని షా ఆరోపించారు. కానీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, శబరిమల ఆలయ బంగారు కేసులో నిందితులను జైలులో పెడతామని హామీ ఇచ్చారు. భారత్ మాతను అత్యున్నత పీఠంపై నిలపడానికే తాము రాజకీయాల్లో ఉన్నామని షా పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, 140 అసెంబ్లీ స్థానాలకు గానూ కేరళలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. అలాగే మే 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం మే 23తో ముగియనుంది. కాగా, కేరళలో అధికారంలో ఉన్న సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) చూస్తోంది. మరోవైపు, రాష్ట్రంలో దాదాపు దశాబ్ద కాలంగా ఎల్‌డీఎఫ్ అధికారంలో ఉంది.

# మా వాడిని రక్షించాం..

మొదటి పేజీ తరువాయి

రోజులుగా గల్లంతైన ఈ పైలట్‌ను శత్రు భూభాగంలో తీవ్ర పోరాటం అనంతరం గుర్తించి రక్షించినట్లు అంతకుముందు అల్ జజీరా కథనం పేర్కొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. "మా వాడిని రక్షించాం! అమెరికా సైన్యం అత్యంత సాహసోపేతమైన ఆపరేషన్ నిర్వహించి, మన అధికారిని సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చింది. ఆయన సురక్షితంగా, క్షేమంగా ఉన్నారని చెప్పడానికి సంతోషిస్తున్నాను" అని ట్రంప్ పోస్ట్ చేశారు."ఇరాన్‌లోని ప్రమాదకరమైన పర్వత ప్రాంతాల్లో శత్రువులు అతడిని వేటాడుతుండగా, గంటగంటకు వారు సమీపిస్తున్నా.. మా సైనికాధికారులు 24 గంటలూ అతడిని పర్యవేక్షిస్తూనే ఉన్నారు. నా ఆదేశాల మేరకు ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ఆయుధాలతో కూడిన డజన్ల కొద్దీ విమానాలను పంపి ఆయన్ను కాపాడాం. ఆయనకు గాయాలయ్యాయి. కానీ, త్వరలోనే కోలుకుంటారు" అని ట్రంప్ వివరించారు.కొన్ని రోజుల క్రితం జెట్ కూలిపోగా, ఒక పైలట్‌ను వెంటనే రక్షించారు. అయితే, రెండో పైలట్‌ను రెస్క్యూ ఆపరేషన్‌కు ప్రమాదం కలగకూడదనే ఉద్దేశంతో ఆ విషయాన్ని గోప్యంగా ఉంచినట్లు ట్రంప్ తెలిపారు. శత్రు భూభాగంలో ఇద్దరు పైలట్లను వేర్వేరుగా, సురక్షితంగా కాపాడటం సైనిక చరిత్రలో ఇదే మొదటిసారని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్‌లో ఒక్క అమెరికన్ సైనికుడికి కూడా హాని జరగలేదని, ఇది ఇరాన్ గగనతలంపై అమెరికా ఆధిపత్యాన్ని రుజువు చేస్తోందని పేర్కొన్నారు.మరోవైపు మధ్య ఇరాన్‌లోని కోగిలుయే అండ్ బోయర్-అహ్మద్ ప్రావిన్స్‌లో ఈ విమానం కూలిపోయినట్లు ఇరాన్ మీడియా తెలిపింది. గల్లంతైన పైలట్ ఆచూకీ తెలిపిన వారికి ఇరాన్ ప్రభుత్వం 60,000 డాలర్ల రివార్డు కూడా ప్రకటించిన నేపథ్యంలో అమెరికా ఈ రెస్క్యూ ఆపరేషన్‌ను పూర్తి చేయడం గమనార్హం.

# కోపం ఉంటే నాపై చర్యలు తీసుకోండి..

మొదటి పేజీ తరువాయి

ఏం తప్పు చేశారు? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.నేను హుజురాబాద్ బంద్‌కు పిలుపునిస్తే ప్రజలు స్వచ్ఛందంగా స్పందించి అద్భుతంగా విజయవంతం చేశారని తెలిపారు. ఒక్క దుకాణం కూడా తెరవకుండా ప్రజలు ఐక్యంగా నిలబడి డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారని పేర్కొన్నారు. ఇది హుజురాబాద్ ప్రజల ఆవేదనకు నిదర్శనమని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి నా మీద కోపం ఉంటే నాపై చర్యలు తీసుకోండి. కానీ హుజురాబాద్ ప్రజలను శిక్షించకండి అని కోరారు. ఇతర ప్రాంతాల చెత్తను మా హుజురాబాద్ పై మోపాలని ప్రయత్నించడం అన్యాయమని అన్నారు.నిన్నటి బంద్‌తో ప్రభుత్వం మేల్కొని వెంటనే డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఏప్రిల్ 7 ఉదయం 10 గంటల నుంచి 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దీక్ష చేపడతానని ప్రకటించారు. ప్రజల కోసం పోరాటం ఆగదని, అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు

# భూములు దోచుకుంటున్నారు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు ఈటల.రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

# పిక్చర్ అభీ బాకీ హై..

మొదటి పేజీ తరువాయి

ఆమ్ ఆద్మీ పార్టీలో (ఆప్) అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. తనపై సొంత పార్టీ నేతలు చేస్తున్న విమర్శలపై రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా తీవ్రంగా స్పందించారు. పంజాబ్ సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడం లేదన్న ఆరోపణలను తిప్పికొడుతూ, తాను రాష్ట్రం కోసం పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ వీడియో క్లిప్‌ను పంచుకున్నారు. రాజ్యసభలో తాను పంజాబ్ సమస్యలపై మాట్లాడుతున్న దృశ్యాలు ఆ వీడియోలో ఉన్నాయి."రాఘవ్ చద్దా పంజాబ్ సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడంలో విఫలమయ్యారని వీడియోలు విడుదల చేయమని ఒత్తిడికి గురైన నా సహచరులకు ఇది ఒక చిన్న ట్రైలర్ మాత్రమే... పిక్చర్ అభీ బాకీ హై" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. పంజాబ్ తనకు కేవలం చర్చనీయాంశం కాదని, అది తన ఇల్లు, విధి, మట్టి, ఆత్మ అని ఆయన ఉద్ఘాటించారు.ఇటీవల రాజ్యసభలో ఆప్ ఉప నేత పదవి నుంచి రాఘవ్ చద్దాను తొలగించిన తర్వాత ఈ వివాదం మొదలైంది. పార్టీలో కొందరు నేతలు ఆయనపై బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. దీనిపై చద్దా శనివారం స్పందిస్తూ, "నాపై మూడు ఆరోపణలు చేశారు. అందులో సున్నా శాతం నిజం ఉంది. నేను మౌనంగా ఉంటే, పదేపదే చెప్పే అబద్ధం కూడా నిజంలా అనిపిస్తుంది" అని పేర్కొన్నారు.తనపై ఒక పక్కా ప్రణాళిక ప్రకారం, పథకం ప్రకారం ప్రచారం జరుగుతోందని చద్దా ఆరోపించారు. "నాపై ఒకే రకమైన ప్రశ్నలు, ఒకే రకమైన ఆరోపణలు వస్తున్నాయి. ఇది యాదృచ్ఛికం కాదు, సమన్వయంతో చేస్తున్న దాడి" అని ఆయన ఒక వీడియో సందేశంలో తెలిపారు. ప్రతిపక్షాలు వాకౌట్ చేసినప్పుడు తాను మద్దతు ఇవ్వలేదన్న వాదనను కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. "ఇది పూర్తిగా పచ్చి అబద్ధం. పార్లమెంటు చుట్టూ సీసీటీవీ కెమెరాలు ఉన్నాయి. ఎవరైనా వాటిని తనిఖీ చేసి సమాధానం తెలుసుకోవచ్చు" అని ఆయన సవాల్ విసిరారు.తన పార్లమెంటరీ బాధ్యతలను విస్మరించారని పార్టీలోని ఒక వర్గం ఆరోపిస్తుండగా, తన దృష్టి మొత్తం పంజాబ్, దాని ప్రజల పైనే ఉందని, వారి సమస్యలను రాజ్యసభలో నిరంతరం ప్రస్తావిస్తూనే ఉంటానని చద్దా పునరుద్ఘాటించారు.

# ఆ ఐదు తీర్మానాలు పరిష్కరించాల్సిందే

మొదటి పేజీ తరువాయి

నైనీ బ్లాక్‌కు సంబంధించి మన కార్మికులు చేసిన ఆందోళనతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఆ బాధ, ఆక్రోశంతోనే సింగరేణిలో 13 వేల మంది కార్మికులు ఎక్కువగా ఉన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ప్రధాని మోదీ లేబర్ కోడ్ పేరుతో నాలుగు నల్ల చట్టాలు తెస్తే.. ఆ చట్టాలను తమ రాష్ట్రంలో అమలు చేసేది లేదని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తేల్చి చెప్పారు. అలాంటి నిర్ణయం తీసుకున్న ఆమెకు మనం సెల్యూట్ చేయాల్సిందే. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా లేబర్ కోడ్ చట్టాలను అమలు చేయటం లేదు.కానీ మన రాష్ట్రం మాత్రం ఈ చట్టాలను అమలు చేయమని చెప్పే విషయంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారు. ఇవాళ్టి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధానంగా ఐదు తీర్మానాలు చేసుకున్నాం. ఈ సమావేశంలో చర్చించి చేసిన తీర్మానాలను లేఖ రూపంలో ప్రభుత్వానికి సమర్పిస్తాం. తెలంగాణకు సింగరేణి ప్రాణపదం. కచ్చితంగా సంస్థను కాపాడుకుంటాం. 70 ఏళ్ల వయసులో మా హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌పై రౌడీ షీట్ పెట్టారు. ఆయన పెద్ద రౌడీ అని ప్రభుత్వం అనుకుంటే మేము చిన్న రౌడీలం. మాతోపాటు ధర్మసమాజ్ పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కూడా జత చేరాయి. మా రౌడీల గుంపును తట్టుకోవటం ప్రభుత్వం వల్ల కాదు.ఈ కార్యక్రమాన్ని ఏదో రాజకీయ కార్యక్రమం లాగా కాదు.. సింగరేణి సంస్థను కాపాడుకోవాలనే ఉద్దేశంతో పెట్టాం. మరో 20 రోజుల్లో కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నాం. మేము తీర్మానం చేసిన అంశాలకు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపాలి. లేదంటే రాజకీయ పార్టీగా ఏర్పడిన తర్వాత బొగ్గు బాయి బాట పడుతాం. అదే విధంగా సమ్మెకు కూడా వెనుకాడబోం. మాతో, సింగరేణితో పెట్టుకోవద్దు. రాజకీయ పార్టీగా వచ్చిన తర్వాత ప్రజలకు మంచి చేసే కొత్త తరహా రాజకీయాలు ఎలా ఉంటాయో చూపించబోతున్నాం' అని కవిత చెప్పుకొచ్చారు.

ఐదు తీర్మానాలు..

కేంద్రం తెచ్చిన నాలుగు నల్ల చట్టాలను అమలు చేసేది లేదని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలి. అసెంబ్లీలో తీర్మానం చేయాలి.

మెడికల్ బోర్డును మానవతా దృక్పథంతో ఆలోచించి వెంటనే ఏర్పాటు చేయాలి. పెండింగ్ కేసులు పరిష్కరించాలి.

అలియాస్ పేర్ల సమస్యను పరిష్కరించాలి. వీటికి లీగాలిటీ వర్తించదు. పొలిటికల్ విల్ ఉంటే సమస్య పరిష్కరించవచ్చు.

సింగరేణి సంస్థ ఆల్ట్ మిన్ కంపెనీతో రూ. 2,250 కోట్లతో చేసుకున్న ఒప్పందంపై శ్వేతపత్రం విడుదల చేయాలి.

నైనీ, తాడిచర్ల వంటి బొగ్గు గనులను కొత్తగా వచ్చే గనులనూ సింగరేణి సంస్థనే ఆపరేట్ చేయాలి.

# ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుంది

మొదటి పేజీ తరువాయి

బంగాల్‌లో శాంతిభద్రతలకు అంతిమ యాత్ర నిర్వహించేందుకు టీఎంసీ కంకణం కట్టుకుందని ప్రధాని విమర్శించారు.ఈ ఎన్నికలు అధికార పక్షం వ్యాపింపజేస్తున్న భయం, బీజేపీ కల్పిస్తున్న భరోసా మధ్య పోరుగా ప్రధాని మోదీ అభివర్ణించారు. టీఎంసీ బుజ్జగింపు రాజకీయాల కారణంగా గ్రేట్ బంగాల్ తన గుర్తింపు కోల్పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చొరబాటుదారులను రక్షించేందుకు ా.×.=., జ.ూ.ూ.ను టీఎంసీ అడ్డుకుంటోందని ఆరోపించారు. బంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో జనాభా మార్పు ప్రమాదకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఎన్నికల తర్వాత టీఎంసీ పాపాల లెక్క తేల్చటమే కాకుండా బాధ్యులైన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎన్నికల సంఘంపై తనకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్నికలు భయం లేకుండా స్వేచ్ఛగా, న్యాయంగా జరుగుతాయని ప్రధాని మోదీ తెలిపారు.ఈ క్రమంలోనే 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి 'మహిళా రిజర్వేషన్ల చట్టం'ను అమలు చేసేందుకు అవసరమైన బిల్లులను ఆమోదం కోసం ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తుందని గుర్తు చేశారు. "ఇప్పటివరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మన సోదరీమణులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించింది. మేము 3 కోట్ల మంది సోదరీమణులను 'లఖ్‌పతి దీదీ' లుగా మార్చాము. ఈ క్రమంలోనే దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో మహిళల పాత్ర మరింత పెరగడం అత్యంత ఆవసరం. అందుకే లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించేలా మా ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించింది. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే బంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న సోదరీమణులందరూ ఈ రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేలా చేయడానికి ప్రస్తుతం కృషి చేస్తున్నాం. అందుకే ఏప్రిల్ 16- 18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశాం. మన తల్లులు, సోదరీమణులకు దక్కాల్సిన ఈ హక్కు గత 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇకపై ఎటువంటి జాప్యం చేయడం సముచితం కాదు. కూచ్ బెహార్ వేదికగా దేశంలోని అన్ని రాష్ట్రాలకు నేను మరోసారి భరోసా ఇస్తున్నాను. జనాభా నియంత్రణలో ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, సీట్ల కేటాయింపు విషయంలో ఎటువంటి నష్టాన్ని ఎదుర్కోవు. అందరూ లబ్ధి పొందుతారు. అన్ని రాష్ట్రాల భాగస్వామ్యం, ప్రతి ఒక్కరి హక్కులు సురక్షితంగా ఉంటాయి. మహిళల కోసం అదనపు సీట్లను పెంచడం ద్వారా రాష్ట్రాలు భారీ ప్రయోజనాలను పొందేలా చూడాలనే విషయాన్ని పార్లమెంటులో బలంగా ముద్ర వేయాలని మేము కోరుకుంటున్నాం." అని ప్రధాని మోదీ అన్నారు.

# చిలుకోడు గ్రామంలో గీతా కార్మికులకు (43) సభ్యత్వ కార్డుల పంపిణీ

**గౌడ్ సంఘం సేవలకు ప్రశంసలు, సర్పంచ్ మంద రామారావు గౌడ్ కు సన్మానం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, మహబూబాబాద్ ప్రతినిధి :**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో ఆదివారం గీతా కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నూతన సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పవిత్ర కంఠమహేశ్వర స్వామి గుడి ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో 43 మంది గీతా కార్మికులకు సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ గౌడ్ సంఘం సర్పంచ్ మంద రామారావు కార్మికులకు కార్డులను అందచేశారు. ఈ సందర్భంగా మంద రామారావు గౌడ్ మాట్లాడుతూ.. సంఘ ఐక్యత, అభివృద్ధి కోసం సభ్యత్వం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గీతా కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం గౌడ సంఘం సంక్షేమం కోసం తీసుకుంటున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సభ్యత్వ కార్డు కలిగి ఉండటం ద్వారా గీతా కార్మికులకు పలు రకాల సంక్షేమ పథకాలు, ప్రమాద బీమా, ఆర్థిక సహాయం, శిక్షణ అవకాశాలు లభిస్తాయి. ముఖ్యంగా గౌడ్ సంఘం అందించే పెన్షన్ సదుపాయం వృద్ధాప్యంలో కార్మికులకు ఆర్థిక భద్రతను కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్డులు కార్మికులకు అధికారిక గుర్తింపును అందించడంతో పాటు వారి హక్కులను పరిరక్షించడంలో కూడా సహాయపడతాయి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన మహబూబాబాద్ ఎక్సైజ్ శాఖ సీఐ చిరంజీవి, ఎస్సై మౌనికలకు గౌడ్ సంఘం సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం వల్ల కార్మికులకు సభ్యత్వం అందించడం సులభమైందని. మంద రామారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ గౌడ్ సంఘం నాయకులు సర్పంచ్ మంద రామారావును ఘనంగా సన్మానించారు, సంఘ అభ్యున్నతికి చేస్తున్న కృషిని కొనియాడుతూ శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ, గౌడ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే కేటాయించాలి

**ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల బ్రతుకులు మాత్రం మారడం లేదు**

**పగలు రాత్రి శ్రమిస్తున్నా... కనీస భద్రత, నివాసం లేక ఇబ్బందులు**

**యువ జర్నలిస్టు నల్లమాస్ మహేష్ ఆవేదన**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, మహబూబాబాద్ ప్రతినిధి :**
సమాజానికి కళ్లుగా, నాలుగో స్థంభంగా నిలుస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతోందని యువ జర్నలిస్టు నల్లమాస్ మహేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు తాము మాత్రం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టుల జీవితాల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదని, పగలు రాత్రి తేడా లేకుండా శ్రమిస్తున్నప్పటికీ కనీస జీవన భద్రత కూడా లేకుండా బాధపడుతున్నారని తెలిపారు. కుటుంబాన్ని పోషించడమే కాకుండా వృత్తి బాధ్యతలను నిర్వర్తించడంలో తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు తో పాటు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, వర్కింగ్ జర్నలిస్ట్ లకు గౌరవప్రదమైన జీవనం అందించేలా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమం లేకపోతే ప్రజాస్వామ్యానికి బలం ఉండదని ఆయన స్పష్టం చేశారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు సృజన్‌ను పరామర్శించిన ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, మహబూబాబాద్ ప్రతినిధి :**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ దినపత్రిక కు చెందిన రిపోర్టర్ సృజన్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ విశ్రాంతి తీసుకుంటున్న సృజన్ ను పరామర్శించారు. గాయాలతో బాధపడుతున్న సృజన్ ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. సృజన్ కు ధైర్యం చెప్పి మనోబలాన్ని పెంచారు. ప్రమాదం నుంచి త్వరగా కోలుకుని మళ్లీ తన వృత్తి బాధ్యతల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. జర్నలిజం వృత్తి సమాజానికి ఎంతో అవసరమైందని, జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బాధిత జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందజేసి, అవసరమైన అన్ని విధాలుగా తన సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అలాగే, తరచూ ప్రయాణాలు చేయాల్సిన జర్నలిస్టులు తమ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జర్నలిస్టులు తమ విధులను నిర్వర్తించే క్రమంలో ఎన్నో కష్టాలు, సవాళ్లు ఎదుర్కొంటున్నారని గుర్తు చేస్తూ, వారి భద్రత, ఆరోగ్యం సమాజానికి కూడా ముఖ్యమని ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.



# ఆర్టీఐ ప్రజల హక్కు...పారదర్శకతకు పునాది

**ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, న్యూస్ ఏప్రిల్ 05, నారాయణఖేడ్ :**
ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ప్రభుత్వంపై ప్రశ్నించే హక్కు ఉండాలి, ఆ హక్కును బలపరిచే ముఖ్యమైన చట్టం రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ (ఆర్టీఐ) అని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ..2005లో అమల్లోకి వచ్చిన ఆర్టీఐ చట్టం ద్వారా ప్రజలు ప్రభుత్వ పనితీరుపై సమాచారాన్ని పొందే అధికారం కలిగారన్నారు. ఆర్టీఐ చట్టం ప్రతి పౌరుడి చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధం. దీనిని సక్రమంగా వినియోగించుకుంటే సమాజంలో పారదర్శకత పెరుగుతుంది, అవినీతి తగ్గుతుందని అన్నారు. దేశ భద్రత, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన కొన్ని సమాచారం ఇవ్వరని స్పష్టం చేశారు.

**ఆర్టీఐ అంటే ఏమిటి?**
ఆర్టీఐ అనగా సమాచారం పొందే హక్కు. ఈ చట్టం ద్వారా ఏ పౌరుడైనా ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలు ఎలా పని చేస్తున్నాయి, నిధులు ఎలా వినియోగిస్తున్నారు. వంటి వివరాలు తెలుసుకోవచ్చు.

**ఎందుకు అవసరం?**
ప్రభుత్వంలో పారదర్శకత పెరుగుతుంది. అవినీతి తగ్గించడంలో సహాయం చేస్తుంది. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కలుగుతుంది. అధికారులు బాధ్యతాయుతంగా పని చేయడానికి ప్రేరణనిస్తుంది.

**ఆర్టీఐ ఎలా దరఖాస్తు చేయాలి?**
సాధారణ కాగితంపై లేదా ఆన్‌లైన్ ద్వారా ఆర్టీఐ దరఖాస్తు చేసుకోవచ్చు. సంబంధిత శాఖకు ప్రశ్నలు స్పష్టంగా రాయాలి. చిన్న ఫీజు సాధారణంగా రూ.10 చెల్లించాలి. 30 రోజుల్లోపు సమాధానం ఇవ్వడం తప్పనిసరి.

**ఏ సమాచారాన్ని పొందవచ్చు?**
ప్రభుత్వ పథకాల వివరాలు, ఖర్చుల లెక్కలు, నియామకాలు, టెండర్లు, ప్రజలకు సంబంధించిన సేవల వివరాలు అడగవచ్చు
30 రోజుల్లో సమాచారం ఇవ్వని యెడల
రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ (ఆర్టీఐ), 2005 ప్రకారం 30 రోజుల్లో సమాచారం ఇవ్వకపోతే నిరాకరించినట్లేగా పరిగణిస్తారు.ఫస్ట్ అప్పీల్ మీరు అప్లికేషన్ ఇచ్చిన తేదీ నుండి 30 రోజులు పూర్తయ్యాక సంబంధిత విభాగంలోని ప్రథమ అప్పీలు ఉన్నత అధికారి దగ్గర అప్పీల్ వేయాలి, ఇది సాధారణంగా అదే కార్యాలయంలో ఉన్న ఉన్నత అధికారికి అందజేయాలి. సెకండ్ అప్పీల్ ఫస్ట్ అప్పీల్‌కు సరైన సమాధానం రాకపోతే 90 రోజుల్లో కేంద్ర సమాచార కమిషన్ లేదా రాష్ట్ర సమాచార కమిషన్ వద్ద సెకండ్ అప్పీల్ వేయాలి. ఫిర్యాదు నేరుగా కూడా మీరు సమాచార కమిషన్ వద్ద కంప్లైంట్ ఇవ్వవచ్చు. అప్లికేషన్ తీసుకోకపోతే ఫీజు అనవసరంగా అడిగితే, సమాచారం ఇవ్వకుండా ఆలస్యం చేస్తే, జరిమానా ఆర్టీఐ అధికారి (పి.ఐ.ఓ) తప్పు చేసినట్లయితే రోజుకు రూ.250 చొప్పున, గరిష్టంగా రూ.25,000 వరకు జరిమానా విధించవచ్చు. పరిహారం మీకు నష్టం జరిగితే, కమిషన్ పరిహారం ఇవ్వమని ఆదేశించవచ్చు అని అన్నారు.




# అసంపూర్తిగా ఉన్న గిరిజన భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, మహబూబాబాద్ ప్రతినిధి :**
గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 2018లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన గిరిజన భవనాల నిర్మాణంలో భాగంగా, డోర్నకల్ మండలంలోని అమ్మపాలెం గ్రామ పరిధిలో రాజు తండాలో సుమారు రూ.1.10 ఒక కోటి పది లక్షల రూపాయలతో గిరిజన భవనం నిర్మాణం ప్రారంభమైంది. కానీ, నిర్మాణం ఇప్పటికీ పూర్తికాకపోవడంతో భవనం నిర్లక్ష్యానికి గురై అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామానికి చెందిన బంధం రవి గౌడ్, మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్ర నాయక్, వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా, గిరిజన భవనం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తే గ్రామపంచాయతీకి ఆదాయం పెరగడంతో పాటు గిరిజనులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ మంత్రులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టిసారించి తక్షణమే భవనం నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు



# కుటుంబ ఘర్షణలో భార్యపై దాడి - తీవ్రగాయాలతో ఆస్పత్రికి తరలింపు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, మహబూబాబాద్ ప్రతినిధి :**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మొదుగులగూడెం గ్రామంలో కుటుంబ వివాదం తీవ్ర రూపం దాల్చింది. గ్రామానికి చెందిన కందిపాటి మోహన్ రావు తన భార్య లక్ష్మితో జరిగిన ఘర్షణలో ఆగ్రహానికి లోనై ఆమెపై దాడి చేశాడు. ఈ ఘటనలో లక్ష్మికి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది వేగంగా స్పందించారు. ఈఎంటీ భిక్షపతి, పైలట్ సాయి కుమార్ ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన లక్ష్మికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం ఆమెను మహబూబాబాద్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.



# పాకిస్థాన్‌లో 80 శాతం మంది గే (స్వలింగ సంపర్కులే): కరాచీ ట్రాన్స్ జెండర్ హినా ఏం చెప్పిందంటే..!

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05 : పాకిస్థాన్ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది మతపరమైన అలవాట్లు, కఠినమైన సామాజిక కట్టుబాట్లు. అయితే ఆ దేశంలో ఒక ఊహించని సీక్రెట్ దాగి ఉందంటూ ప్రముఖ పాకిస్థానీ ట్రాన్స్‌జెండర్ యాక్టివిస్ట్ హీనా బలోచ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచమంతటా చక్కర్లు కొడుతున్నాయి. “పాకిస్థాన్‌లో ఎవరూ స్ట్రెయిట్ కాదు” అంటూ ఆమె బాంబు పేల్చారు. పాక్ లోని 80 శాతం మంది ప్రజలు స్వలింగ సంపర్కులుఅని.. మిగిలిన 20 శాతం మంది బై సెక్సువల్స్ అని ఆమె లెక్కలతో సహా చెప్పడం ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది.పాక్ సమాజంలో జనం బయటకు మతం గురించి, సంప్రదాయాల గురించి మాట్లాడుతుంటారని హీనా క్వీర్ గ్లోబల్ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చీల్చి చెండాడారు. ఫ్యామిలీ గౌరవం అని డబ్బా కొట్టుకుంటారని, కానీ లోపల మాత్రం పరిస్థితి వేరుగా ఉంటుందన్నారు. ఇదొక ఓపెన్ సీక్రెట్ అంటూ ఒక్క మాటలో పాకిస్థాన్ ప్రజల గురించి హీనా తేల్చేశారు. అక్కడ నూటికి నూరు శాతం మంది తమ లైంగికతను దాచుకుంటున్నారు తప్ప.. ఎవరూ స్ట్రెయిట్ కాదు అంటూ ఆమె కుండబద్దలు కొట్టారు. పాకిస్థాన్‌లో పెరిగిన తాను.. అక్కడ అడుగడుగునా చూసిన అనుభవాలతోనే ఈ మాట చెబుతున్నట్లు వివరించారు.హీనా బాల్యం కూడా కన్నీళ్ల మధ్యే సాగింది. తన లైంగికత కంటే తన వేషధారణ గురించి ఆమె ఎక్కువగా భయపడేవారు. పెదాలకు లిప్‌స్టిక్ వేసుకుంటే ఇంట్లో వారు ఏమంటారు? ఆడపిల్లలా నగలు ధరిస్తే ఎన్ని దెబ్బలు పడతాయి? అన్నదే తనకు పెద్ద ఆందోళనగా ఉండేదని తన పాత రోజులను గుర్తు చేసుకున్నారు. పాకిస్థాన్‌లో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని.. వారు కేవలం అడుక్కోవటం, డ్యాన్స్, సెక్స్ వర్క్‌కే పరిమితం కావాల్సి రావడంపై ఆవేదన వ్యక్తం చేశారు హీనా.హీనా చేసిన ఈ కామెంట్స్.. ఆమె చేసిన పోరాటాలు పాక్ పాలకులకు మింగుడు పడలేదు. నిరసనలో ‘ప్రైడ్ ఫ్లాగ్’ ఎగురవేసినందుకు ఆమెపై దాడులు జరిగాయి. కిడ్నాప్ చేసి వేధించారు. చివరికి ప్రాణ భయంతో దేశం దాటి లండన్‌కు పారిపోయిన హీనా.. ఇప్పుడు అక్కడ శరణార్థిగా ఉంటూ పాకిస్థాన్ అసలు రంగును బయటపెడుతున్నారు. అణచివేత ఎక్కువగా ఉన్నచోట వికృతమైన రహస్యాలు కూడా ఎక్కువే ఉంటాయని హీనా వ్యాఖ్యల ద్వారా తెలుస్తోంది. ఇప్పుడు హీనా చేసిన 80:20 ఫార్ములా కామెంట్స్ పాక్ గడ్డపై పెద్ద దుమారాన్నే రేపుతోంది.



# బాబు జగ్జీవన్ రామ్ గారి సేవలు చిరస్మరణీయం

**హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్**
**పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జహీరాబాద్, ఏప్రిల్ 05:** మండలంలోని హుగ్గేల్లీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ. విమల శ్రీనివాస్ రెడ్డి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వారి సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హామీలు అమలు చేయడం అభినందనీయం : ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05 :** మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని గెలిచిన వెంటనే అమలు చేయడం అభినందనీయమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డ్ కౌన్సిలర్ సుల్తాన్పురం ఈశ్వరమ్మ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఏర్పాటు చేసిన రెండు రూపాయలకే మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి అధికారం అందించారని.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారానికి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అతి త్వరలో మున్సిపల్ పరిధిలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడమైనట్లు తెలిపారు. ప్రతి వార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి. ఆయా వార్డుల కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,



సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

**పటాన్చెరులో ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జీఎంఆర్**









**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05 :** భారత మాజీ ఉప ప్రధాని, దేశంలో సామాజిక న్యాయ సాధనకు అవిరళ కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం పటాన్చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి స్థానిక మాజీ ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు.

# ఈ నెల 25న అందరికి నూతన పార్టీతో గట్టిగ సమాధానం చెప్పబోతున్న కల్వకుంట్ల కవిత

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 05, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో నూతన దిశగా జాగృతి పార్టీ ముందుకు రాబోతుంది రానున్న రోజుల్లో ఇది ఒక బలమైన రాజకీయ శక్తిగా అవతరించబోతుంది అని మేడ్చల్ జిల్లా జాగృతి అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి పేరుకున్నారు ఏప్రిల్ 25న కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న నూతన రాజకీయ పార్టీ మహా సబకు సంబందించిన పోస్టర్ ఆవిష్కరణ చేసారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జాగృతి పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా జాగృతి అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో వోడిదుడుకులు ఎదురుకుని రాష్ట్ర ప్రజల గుండెల్లో తనకంటూ ఒక స్థానం సంపాదించుకున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ఖరారు అయినది. ఇప్పుడు ఉన్న రాష్ట్ర రాజకీయలపై యువత చాలా ఆశక్తి చూపుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలకు ప్రత్యామ్నాయ రాజకీయాలపై ప్రజలకు ఆశలు పెరుగుతున్నాయి ఆ ఆకాంక్షలకు ప్రతిష్పందనగా జాగృతి పార్టీ రూపుదిద్దుకుంటుదని తెలిపారు. మేడ్చల్ జిల్లా మునిరాబాద్లో నిర్వహించబోతున్న మహా సభకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమం కాలం నుండి రాష్ట్ర సంస్కృతి ఆస్తిత్వాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పడంలో కల్వకుంట్ల కవిత కీలక పాత్ర పోసించారు. అదే స్ఫూర్తితో ప్రజల సమస్యలపై ద్రుష్టి సారించి శక్తీవంతమైన రాజకీయ వేదికగా ఈ పార్టీ ఎదుగుతుంది అని ధీమా వెక్తం చేసారు మునిరాబాద్ లో జరగనున్న సభకు పెద్దఎత్తున ప్రజలు పాలుకొని సభను



విజయవంతం చేయాలి అని కోరారు. రామిడి వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎత్తరి మారయ్య, మహిళా నాయకులు, జాగృతి నాయకులు పాలుకొన్నారు.

# మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడచుకోవాలి

**సర్పంచ్ రామావత్ భీమి బాయి.**
**కాంగ్రెస్ పార్టీ కోహిర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, జహీరాబాద్:** దేశంలో సామాజిక న్యాయ సాధనకు గొప్ప కృషిచేసిన సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్, 118 జయంతి పురస్కరించుకొని కోహిర్ మండలంలోని పీచేర్యాగడి పాత తాండ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రామావత్ భీమి బాయి, కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, మాట్లాడుతూ.. ఒకవైపు దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే,మరోవైపు సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం ఆలు పెరగని సమరం సాగించిన యోధుడు సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత కులరహిత సమాజంకోసం తన జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీనవర్గాల నేత మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఫక్కు సింగ్,



రామావత్ సోమ్లా నాయక్, కేతావత్ కిషన్, రామావత్ వకీల్,రామావత్ పరశురామ్, బానోత్ రాములు, రామావత్ లక్ష్మణ్, రవి,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పాముకుంటలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం పాముకుంట గ్రామంలోని జై భీమ్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో యూత్ అధ్యక్షులు పట్నం గణేష్ అధ్యక్షతన బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు సర్పంచ్ రంగ నరేష్ గౌడ్, ఉప సర్పంచ్ ఎండి షరీఫ్ లు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శేఖర్, ఏసు, యూత్ సభ్యులు కరుణాకర్, రాజు, అనిల్, బాబు, శ్రీకాంత్, మోజేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టిమర్రి వాగు బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలి కల్లూరి రాంచంద్రా రెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** నాణ్యతతో బ్రిడ్జిలను నిర్మించాలి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలి పొట్టిమర్రి వాగు బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలి. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి, రాజపేట మండలంలోని పొట్టిమర్రి వాగు దగ్గర బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేసి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి అన్నారు. ఆదివారం రాజపేట మండలంలోని పొట్టిమర్రి వాగు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. నాణ్యతతో పనులు చేయాలని, గత 20 రోజులుగా వాగు తెగి నీరు ప్రవహిస్తుండగా ప్రత్యామ్నయంగా రహదారిని ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజపేటకు వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రత్యామ్నాయ రహదారిని ఏర్పాటు చేయాలని కోరారు. ఆలేరు నియోజకవర్గంలో నిర్మిస్తున్న బ్రిడ్జిలలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, వర్షాకాలం సమీపిస్తుండడంతో పనులు త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. రాజపేట నుంచి యాదగిరిగుట్ట వరకు వెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారని, రాజపేట మండలం మొత్తం వ్యవసాయ ఆధారిత ప్రాంతం కాబట్టి అన్ని చెరువులను నింపాలని ఆయన డిమాండ్ చేశారు. బ్రిడ్జి పైన ఉన్న చెక్ డ్యామ్ ను కాంట్రాక్టర్ పగలగొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. ఈ విషయమై ఆర్డబి డిఈ తో ఫోన్లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జలసాధన సమితి అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, పట్టణ అధ్యక్షులు



బెడద వీరేశం, బిఆర్ఎస్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, కుర్రారం సర్పంచ్ బొడ్డు భాస్కర్, నాయకులు బొంగొని ఉప్పలయ్య, కాకల్ల ఉపేందర్, అంకతి సుదర్శన్, అంకతి వెంకటేశం, పాండవుల బిక్షపతి, అంకతి నరసయ్య, కొండం రాజు, ఎర్రగుంట కిషన్, కుందనపల్లి నర్సిహులు, తుంగ అక్షయ్, మోత్కుపల్లి బాలకృష్ణ, బొద్దుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోండి

రాజీవ్ ఆరోగ్యశ్రీ ని రూ. 10 లక్షలకు పెంపు

మాజీ ఎంపీపీ మోహన్



***హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, సిద్దిపేట జిల్లా:*** గ్రామీణ రోగుల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తుండగా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సైతం కార్పొరేట్ వైద్యం అందుతున్నట్లు మాజీ ఎంపీపీ మోహన్ పేర్కొన్నారు. ఆదివారం వర్గల్ మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డితో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రత్యేక నిధులు కేటాయిస్తుండగా, రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ 10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. పేదలు కార్పొరేట్ వైద్యం పొందిన పక్షంలో వారిని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నట్లు చెప్పారు. అంతేగాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఎల్ఓసిలు అందజేస్తూ రోగుల్లో ఆత్మస్థైర్యం పెంపొందిస్తుండగా, పేదలు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు నందు, జగన్ గుప్త పాల్గొన్నారు.

## కాలా సుశీల్ కుమార్ జైన్‌కు పరామర్శ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, మహబూబాబాద్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్ సోదరుడు, డోర్నకల్ పట్టణంలో ప్రముఖ నాయకుడిగా గుర్తింపు పొందిన మాజీ ఏఎంసీ డైరెక్టర్ కాలా సుశీల్ కుమార్ జైన్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటూ వైద్యుల సూచనల మేరకు కోలుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా, పట్టణ నాయకులు భూక్యా తారాచంద్, ఏపూరి రమణయ్య, యువ నాయకులు దాసరి నాని యాదవ్, వాంకుడోత్ హరి నాయక్, జర్నలిస్టు యువరాజ్ నాయక్, ఆదివారం కాలా సుశీల్ కుమార్ జైన్,నివాసానికి వెళ్లి పరామర్శించారు. సుశీల్ కుమార్ జైన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయనకు ధైర్యం చెప్పారు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సుశీల్ కుమార్ జైన్ గతంలో ప్రజా సేవలో ఎంతో చురుకుగా పాల్గొని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడి మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని దేవుని ప్రార్థించారు.

## వేద పండితులు పాండురంగ శాస్త్రికి ఘన సన్మానం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామం వేద పండితులు శ్రీ లక్ష్మీ వీరనారాయణ స్వామి ప్రధాన అర్చకులు పాండురంగ శాస్త్రి ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రుషిందర్ మాట్లాడుతూ గ్రామంలో పురోహితం చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు కార్యక్రమాలను నడిపిస్తున్న వేద పండితులు పాండురంగ శాస్త్రి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బెదరబోయిన వెంకటేష్, భోగ శ్రీనివాస్, అంకం రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం కోనేరులో చెట్లను తొలగించిన గ్రామ యువత





మండలంలోని సోమారం గ్రామంలో కొంతకాలంగా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలోని కోనేరు చెట్లు చెదారంతో పేరుకపోవడంతో గ్రామ యువకులు ఐక్యతగా కోనేరును ఆదివారం కోనేరు లోపల, వెలుపల చెట్లను ముండ్ల కంపలను తొలగించి శుభ్రపరిచారు. పురాతన చరిత్ర కాలం నాటి కోనేరును ఎవరు పట్టించుకోకపోకపోవడంతో ఎక్కడ కనుమరుగవుతదేమోనని యువకులు కోనేరును శుభ్రపరచి పునర్నిర్మాణ దిశగా ఏర్పాటు చేయాలన్నదే వారి సంకల్పమని యువకులు తెలిపారు. యువత చేసిన మంచి పనికి గ్రామంలోని పలువురు ప్రజా ప్రతినిధులు పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మాటూరి సంతోష్, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం బాలరాజు, ఆలయ కమిటీ అధ్యక్షులు నారెడ్డి కమలాకర్ రెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి, శివ కుమార్, అజయ్, చరణ్ తేజ్, హేమంత్ రెడ్డి, సాయి కుమార్, అభినయ్, ఉమేష్, అరవింద్, చందు, మణికంఠ, కౌశిక్, శరత్.. పాల్గొన్నారు.

## డోర్నకల్‌లో ఉత్సాహంగా ముగిసిన సూపర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్



***హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, మహబూబాబాద్ ప్రతినిధి :*** డోర్నకల్ పట్టణంలో బంకట్ సింగ్ తాండా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ టోర్నమెంట్‌లో పరిసర ప్రాంతాల నుండి అనేక జట్లు పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాయి. ఆదివారం ఫైనల్ మ్యాచ్‌లో కారేపల్లి జట్టు అద్భుత ఆటతీరు కనబరిచి విజేతగా నిలిచి 30,016 నగదు బహుమతిని అందుకుంది. ఖమ్మం జట్టు రన్నరప్‌గా నిలిచి 20,016 బహుమతి గెలుచుకుంది. బంకట్ సింగ్ తాండా జట్టు మూడవ స్థానాన్ని సాధించి 10,016 పొందగా, గార్లా జట్టు నాలుగో స్థానంతో 5,016 బహుమతిని అందుకుంది.ఈ టోర్నమెంట్‌ను వాంకుడోత్ సచిన్, ఠాకూర్ ,సంతోష్ సింగ్, ధరావత్ నవీన్, బానోత్ కృష్ణ, హర్షిత్, చిరు, సాయి, రాకేష్, బబ్లు, శ్రీకాంత్ తదితర యువజన సంఘం సభ్యులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. పోటీల ముగింపు సందర్భంగా ముఖ్య అతిథులుగా బిషప్ తండ్రి గారు కొడి రెక్కల పద్మారావు, డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్ హరినాథ్ బాబు, వైస్ చైర్‌పర్సన్ మాధా లావణ్య శ్రీనివాస్, మాజీ చైర్మన్ , వంకుడోత్ వీరన్న, కౌన్సిలర్లు ప్రేమిల, ఉయ్యాలవాడ సర్పంచ్ శ్యాం బాబు, కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమ, గాజుల వేణుగోపాల్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.


## ట్రంప్ ఆసుపత్రి పాలయ్యారా..? క్లారిటీ ఇచ్చిన వైట్ హౌస్ వర్గాలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసుపత్రిలో చేరారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున సాగిన ప్రచారాన్ని వైట్‌హౌస్ తీవ్రంగా ఖండించింది. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అవన్నీ నిరాధారమైన వదంతులని స్పష్టం చేసింది. శనివారం ఉదయం 11 గంటలకు వైట్‌హౌస్ 'ప్రెస్ లిడ్' ప్రకటించడంతో ఈ వదంతులు మొదలయ్యాయి. ఆ రోజు అధ్యక్షుడికి సంబంధించిన బహిరంగ కార్యక్రమాలు ఏవీ ఉండవని దీని అర్థం. ఇదే అదనుగా, ట్రంప్‌కు అస్వస్థతగా ఉందని, ఆయన్ను వాల్టర్ రీడ్ సైనిక ఆసుపత్రికి తరలించారని ఎక్స్ లో పోస్టులు వెల్లువెత్తాయి. దీనికి బలం చేకూరుస్తూ, ట్రంప్ కాన్వాయ్‌కు సంబంధించిన ఒక పాత వీడియోను వైరల్ చేశారు. అయితే, ఆ వీడియో 2024లో పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై కాల్పులు జరిగిన తర్వాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినప్పటిదని వాస్తవ తనిఖీలో తేలింది.ఈ ప్రచారాన్ని వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చుంగ్ తోసిపుచ్చారు. "ట్రంప్ కంటే ఎక్కువగా అమెరికా ప్రజల కోసం పనిచేసిన అధ్యక్షుడు మరొకరు లేరు. ఈ ఈస్టర్ వారాంతంలో కూడా ఆయన వైట్‌హౌస్‌లో, ఓవల్ ఆఫీస్‌లో నిరంతరంగా పనిచేస్తున్నారు" అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.మరోవైపు, ట్రంప్ వైట్‌హౌస్‌లోనే ఉన్నారని చెప్పడానికి స్పష్టమైన ఆధారాలు కనిపించాయి. మధ్యాహ్నం 1:50 గంటలకు వెస్ట్ వింగ్ ద్వారం వద్ద మెరైన్ సైనికుడు కాపలాగా ఉన్నారని, ఇది అధ్యక్షుడు భవనంలోనే పనిచేస్తున్నారని చెప్పడానికి నిదర్శనమని సీబీఎస్ న్యూస్ జర్నలిస్ట్ తెలిపారు.

## కొలనుపాక గ్రామంలో బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి వేడుకలు

ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావు, అంబేద్కర్, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొంకూరి కమలాకర్, ప్రధాన కార్యదర్శి వల్దేషి. మహేష్, మాట్లాడుతూ ప్రముఖ భారత స్వాతంత్ర సమరయోధుడు, సామాజిక సంస్కర్త,దేశ ఉప ప్రధానమంత్రి "బాపూజీ" గా ప్రసిద్ధి చెందిన ఆయన అణగారిన వర్గాల కోసం పోరాడుతూనే కార్మిక, రక్షణ, వ్యవసాయ శాఖ, మంత్రిగా కీలకపాత్రలు పోషించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాకమ్మ- వెంకటేష్, మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, మామిడాల నర్సింలు, మామిడాల అంజయ్య, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గంధమల్ల అశోక్, నర్రా రాజు, బొజ్జ రమేష్, పైస ప్రకాష్, వానరాశి నరసింహులు, గంధమల్ల రవి, జంగా రాములు, తిప్పారపు మల్లేశం, బొంకూరి రాములు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగెకరాల నీలగిరి తోట దగ్ధం


రూ. 3 లక్షలు నష్టం జరిగిందన్న బాధిత రైతులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం నమిల గ్రామ రెవెన్యూ పరిధిలోని 84 సర్వేనెంబర్ లో గల నాలుగెకరాల నీలగిరి తోట ఆదివారం దగ్ధమైందని బాధిత రైతులు ధర్మ రంగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, హరినాథ్ రెడ్డిలు తెలిపారు. నమిల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వల్లే ఈ అనర్థం జరిగిందని వాపోయారు. కోతకు ఉన్న నాలుగెకరాల నీలగిరి తోట కండ్ల ముందే బుగ్గి పాలు అయిపోయిందని ఆవేదన చెందారు. సుమారు మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించాలని రైతులు కోరారు.

## షాట్‌పుట్‌లో జాతీయ విజేతగా మెరిసిన డోర్నకల్ యువకుడు శ్రీశాంత్

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేతుల మీదుగా ఘన సత్కారం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం రావిగూడెం గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు చిర్రా శ్రీశాంత్ తన ప్రతిభతో జాతీయ స్థాయిలో సత్తా చాటి అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. 2025 డిసెంబర్ 31న నేపాల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి షాట్‌పుట్ పోటీలలో అతను అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానం సాధించడం విశేషం.ఈ విజయంతో ప్రాంతమంతా ఆనందోత్సాహాల్లో మునిగిపోయింది. గ్రామస్థులు, క్రీడాభిమానులు శ్రీశాంత్ సాధనను కొనియాడుతూ అభినందనలు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఖమ్మం నగరానికి విచ్చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, శ్రీశాంత్‌ను ప్రత్యేకంగా కలుసుకుని శాలువాతో ఘనంగా సత్కరించారు. అతని కృషి, పట్టుదలను ప్రశంసిస్తూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. శ్రీశాంత్ చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచేందుకు తోడ్పడిన తండ్రి చిర్ర వెంకన్నను కూడా ఎమ్మెల్యే అభినందించారు. శ్రీశాంత్ సాధించిన విజయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, అతనికి అవసరమైన సహాయం, ప్రోత్సాహం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామానికి గర్వకారణంగా నిలిచిన శ్రీశాంత్, భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వెనుకబడిన వర్గాల అభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన జాగ్జీవన్ రామ్ ఒక స్ఫూర్తి జ్యోతి

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : భారతదేశం సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం అనే విలువలపై నిర్మితమైన గొప్ప ప్రజాస్వామ్య దేశం. ఈ విలువలను కాపాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన మహనీయుల్లో బాబు జగ్జీవన్ రామ్ ఒకరు. ఆయన పుట్టినరోజు వేడుకలు కేవలం ఒక మహానుభావుని స్మరణకు మాత్రమే కాకుండా, ఆయన ఆలోచనలు, ఆశయాలు, సేవా భావం నుండి స్ఫూర్తి పొందే అవకాశం కూడా కల్పిస్తాయి. బాల్యం మరియు విద్య బాబు జగ్జీవన్ రామ్ ( బాబూజీ ) 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని ఒక చిన్న గ్రామంలో జన్మించారు. చిన్నతనం నుంచే ఆయన తెలివితేటలు, పట్టుదల, ధైర్యం కలిగిన వ్యక్తిగా ఎదిగారు. అయితే, ఆయన జీవితంలో ఎదురైన ప్రధాన అడ్డంకి కుల వివక్ష. పాఠశాలలో చదువుతున్నప్పుడే ఆయన అనేక అవమానాలను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ, ఆ అవమానాలను ఆయన తన శక్తిగా మార్చుకొని ఉన్నత విద్యను అభ్యసించారు. ఆయన బెనారస్ హిందూ యూనివర్సిటీ మరియు కలకత్తా యూనివర్సిటీలలో చదివి ఉన్నత స్థాయి విద్యను పొందారు. విద్య ద్వారా మాత్రమే సమాజంలో మార్పు తీసుకురావచ్చని ఆయన విశ్వసించారు. స్వాతంత్ర్య సమరంలో భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బాబు జగ్జీవన్ రామ్(బాబూజీ) కీలక పాత్ర పోషించారు. మహాత్మా గాంధీ ప్రభావంతో ఉప్పు సత్యాగ్రహం మరియు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. దళితులను జాతీయ పోరాటంలో ఏకీకృతం చేయడానికి ఆయన అఖిలభారత అణగారిన వర్గాల లీగ్(1935) స్థాపించారు. సామాజిక సమానత్వం కోసం పోరాడుతూ, అణగారిన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన కృషి చేశారు. ఆయన కేవలం రాజకీయ నాయకుడే కాదు, ఒక సామాజిక సంస్కర్త కూడా. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. రాజకీయ జీవితంలో విజయాలు స్వాతంత్ర్యం అనంతరం, బాబు జగ్జీవన్ రామ్ భారత ప్రభుత్వంలో వివిధ కీలక పదవులు నిర్వహించారు. ఆయన సుమారుగా 30 సంవత్సరాలకు పైగా నిరంతరం కీలకమైన మంత్రిత్వ శాఖలకు వ్యవసాయ, రక్షణ, కార్మిక, సమాచార శాఖల మంత్రిగా పనిచేశారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఆయన చేసిన సేవలు విశేషమైనవి. రైతుల సంక్షేమం కోసం ఆయన అనేక విధానాలు అమలు చేశారు. ఆయన హరిత విప్లవానికి నాయకత్వం వహించి,వ్యవసాయ ఉత్పాదకతను గణనీయంగా పెంచి, కృషి విజ్ఞాన కేంద్రాలను స్థాపించారు. రక్షణ మంత్రిగా ఉన్న సమయంలో ఆయన దేశ భద్రతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 1971 ఇండో-పాక్ యుద్ధంలో ఆయన నాయకత్వం దేశానికి గౌరవాన్ని తెచ్చింది. కార్మిక శాఖ మంత్రిగా కనీస వేతనాల చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, ఉద్యోగుల రాష్ట్ర బీమా చట్టం, ప్రావిడెంట్ ఫండ్ చట్టం వంటి చారిత్రాత్మక శాసనాలను ప్రవేశ పెట్టారు. సమాచార మంత్రిగా వాయు రవాణా జాతీయికరణలో కీలక పాత్ర పోషించారు. జనతా పార్టీ ప్రభుత్వంలో ఉప ప్రధానిగా సేవలందించారు. సామాజిక న్యాయం కోసం కృషి బాబు జగ్జీవన్ రామ్ జీవితమంతా సామాజిక న్యాయం కోసం అంకితమైంది. కుల వివక్షను నిర్మూలించేందుకు ఆయన చేసిన కృషి అపారమైనది. అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆయన ప్రయత్నించారు. ఆయన దృష్టిలో సమాజం అభివృద్ధి చెందాలంటే అందరికీ సమాన అవకాశాలు ఉండాలి. ఈ భావన నేటి యువతకు కూడా ఎంతో ప్రేరణనిస్తుంది. పుట్టినరోజు వేడుకల ప్రాముఖ్యత ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న ఆయన పుట్టినరోజు వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడతాయి. ఈ వేడుకలు కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదు, ఆయన ఆశయాలను గుర్తుచేసే సందర్భం. ఈ వేడుకల ద్వారా ప్రజలు ఆయన జీవితాన్ని, సేవలను గుర్తు చేసుకుంటారు. విద్యార్థులు, యువత ఆయన నుండి స్ఫూర్తి పొంది తమ జీవితాలలో మార్పు తీసుకురావడానికి ప్రేరణ పొందుతారు. మనం పొందవలసిన స్ఫూర్తి బాబు జగ్జీవన్ రామ్ పుట్టినరోజు వేడుకల నుండి మనం ఎన్నో విలువైన పాఠాలు నేర్చుకోవచ్చు! కష్టాలను అవకాశాలుగా మార్చుకోవడం – ఆయన జీవితంలో ఎన్నో అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి విజయం సాధించారు. మనం కూడా కష్టాలను భయపడకుండా ఎదుర్కోవాలి. విద్య ద్వారా మాత్రమే మనం వ్యక్తిగతంగా, సామాజికంగా ఎదగగలమని ఆయన చూపించారు. ప్రతి మనిషి సమానమే అనే భావనను ఆయన జీవితం మనకు నేర్పుతుంది. సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. మనం కూడా చిన్న స్థాయిలో అయినా సమాజానికి సహాయం చేయాలి. ఆయన నాయకత్వం మనకు ఆదర్శం. నిజాయితీ, ధైర్యం, నిబద్ధతతో నాయకత్వం వహించాలి. నేటి సమాజంలో ఆయన ఆలోచనల ప్రాముఖ్యత నేటి ప్రపంచంలో ఇంకా కుల వివక్ష, అసమానతలు పూర్తిగా తొలగిపోలేదు. ఈ నేపథ్యంలో బాబు జగ్జీవన్ రామ్ ఆలోచనలు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. సమాజంలో సమానత్వం సాధించాలంటే ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలి. యువత ఈ విషయాన్ని గమనించి, ఆయన మార్గాన్ని అనుసరించాలి. విద్య, కృషి, సేవ అనే మూడు విలువలను తమ జీవితంలో అమలు చేయాలి. బాబు జగ్జీవన్ రామ్ జీవితం మనకు ఒక మార్గదర్శి. ఆయన పుట్టినరోజు వేడుకలు మనకు కేవలం ఒక జ్ఞాపకం మాత్రమే కాదు, ఒక బాధ్యతను గుర్తుచేస్తాయి. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, సమానత్వం, న్యాయం, అభివృద్ధి అనే లక్ష్యాలను సాధించడానికి మనం కృషి చేయాలి. ఆయన స్ఫూర్తితో మనం మంచి పౌరులుగా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలి. అదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన గౌరవం.

తుమ్మ భాగ్యలక్ష్మీ
**రీసెర్చ్ స్కాలర్**
**అనురాగ్ యూనివర్సిటీ హైదరాబాద్**
**9505618252**



## రాజపేట మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటు అభినందనీయం





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** మహనీయుల చరిత్రను భావితరాలకు అందించే విధంగా విగ్రహాలము ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూర్ అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం రాజపేట మండల కేంద్రంలో నవభారత్ యూత్ యువజన సంఘం ఆధ్వర్యంలో నవభారత్ కాలనీలో నెలకొల్పిన బాబు జగ్జీవన్ రావ్, జ్యోతి రావు పూలే విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వారు దేశానికి చేసిన సేవలు గుర్తుచేసుకొని కోనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోయ మధు, ఉప సర్పంచ్ నెమిల కేదారి గౌడ్, వార్డు సభ్యులు పాండు, కవితా, ప్రసాద్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, వివిధ పార్టీల మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మేకల రమేష్, దాచేపల్లి రాజు, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు జూకంటి ప్రవీణ్ కుమార్, ఎర్ర గోకుల జశ్వంత్, వివిధ గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా వివేకానందుని విగ్రహం కూడలి నుండి భారీగా ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడు కు శాలువా కప్పి సత్కరించి ఆహ్వానించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. విగ్రహాల ఏర్పాటు చేసిన నవభారత్ కాలనీ, యూత్ సభ్యులను అభినందించారు.

## సామాజిక సమసమాజ నిర్మాత బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే మన లక్ష్యం

**జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి ?**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భారత మాజీ ఉప ప్రధాని, 'బాబూజీ'గా ప్రజల హృదయాల్లో నిలిచిన మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు తెలంగా జాగృతి కార్యాలయం లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, జాగృతి కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ?ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సంగ్రామంలోనూ, స్వతంత్ర భారత నిర్మాణంలోనూ జగ్జీవన్ రామ్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. కుల వివక్ష లేని సమాజం కోసం, దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది. ?రక్షణ, వ్యవసాయ శాఖ మంత్రిగా దేశానికి ఆయన అందించిన సేవలు అద్వితీయమని, ముఖ్యంగా హరిత విప్లవం ద్వారా దేశ ఆహార భద్రతలో ఆయన ముద్ర చెరగనిదని పేర్కొన్నారు. ?జాగృతి ఆధ్వర్యంలో ముందుకు ?"తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితక్క దిశానిర్దేశంలో బాబూ జగ్జీవన్ రామ్ కన్న కలలను నిజం చేసేందుకు ప్రతి కార్యకర్త నడుం



బిగించాలి. సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం శ్రమిస్తూ, వెనుకబడిన వర్గాల గొంతుకగా నిలవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి" అని కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.జాగృతి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొని బాబూజీకి అంజలి ఘటించారు. ??మహనీయుని త్యాగాలను స్మరించుకోవడం. యువతకు ఆయన ఆశయాలను వివరించడం. పార్టీ మరియు జాగృతి శ్రేణులను లక్ష్యం దిశగా నడిపించడం. మన ముందున్న లక్ష్యం.

## దూదివెంకటాపురంలో సిపిఐ ఇంటింటి ప్రచారం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం దూదివెంకటాపురం గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం, గ్రామ శాఖ కార్యదర్శి కుమ్మరి బాలరాజు, మంగ ఐలయ్య, రాములు తదితర నాయకులు పాల్గొన్నారు. గ్రామస్తులతో మాట్లాడి పార్టీ విధానాలు, ప్రజా సమస్యలపై చర్చించారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని నాయకులు కోరారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణే లక్ష్యం

**స.హ రక్షణ చట్టం జిల్లా అధ్యక్షుడు వంగరి ప్రవీణ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కాగజ్‌నగర్ మండలంలో సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ జిల్లా అధ్యక్షుడు వంగరి ప్రవీణ్ ఆధ్వర్యంలో సిర్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు మాదాస్ నాగేష్ చేతుల మీదుగా సిర్పూర్ నియోజకవర్గ కమిటీ మెంబర్‌గా భట్టుపల్లి గ్రామానికి చెందిన బాసిక సత్యనారాయణను మరియు కాగజ్‌నగర్ మండల కమిటీ మెంబర్‌గా ఈస్ గాం గ్రామానికి గగన్ రాయ్‌ను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు వంగరి ప్రవీణ్, సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజల వజ్రాయుధమని పేర్కొన్నారు. ఈ చట్టాన్ని ఎవ్వరూ దుర్వినియోగం చేయకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించడం మరియు పారదర్శకతను పెంపొందించడం సంస్థ ముఖ్య లక్ష్యమని తెలిపారు. అధికారులు కూడా ప్రజలకు సమయానికి సరైన సమాచారం అందించే విధంగా పని చేయాలని, చట్టాన్ని పక్కదోవ పట్టించకుండా ప్రజాహితం కోసం కట్టుబడి ఉండాలని ఆయన సూచించారు.

## పదో తరగతి విద్యార్థులకు తీపికబురు.. 7 మార్కులు కలపాలని బోర్డు నిర్ణయం!




హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, ఆంధ్రప్రదేశ్ :
ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఇటీవల పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు తీపి కబురు చెప్పింది. ప్రశ్నపత్రాల్లో దొర్లిన కొన్ని సాంకేతిక పొరపాట్లు, సందిగ్ధంగా ఉన్న ప్రశ్నల కారణంగా విద్యార్థులు నష్టపోకూడదని భావించిన ఎస్ఎస్‌సీ బోర్డు, అదనపు మార్కులు కలపాలని నిర్ణయించింది.

**బోర్డు నిపుణుల కమిటీ నివేదిక ప్రకారం..**

ప్రశ్నలు స్పష్టంగా లేని చోట వాటిని అటెంప్ట్ చేసిన విద్యార్థులకు మార్కులు లభించనున్నాయి. హిందీ సబ్జెక్టులో సందిగ్ధంగా ఉన్న ప్రశ్నల కారణంగా 2 మార్కులు, ఇంగ్లీష్ సబ్జెక్టులో తలెత్తిన లోపాల వల్ల ఏకంగా 5 మార్కులు అదనంగా కలపాలని బోర్డు నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చింది. మొత్తంగా ఈ రెండు సబ్జెక్టుల ద్వారా విద్యార్థులకు 7 మార్కుల వరకు లబ్ధి చేకూరనుంది. ఇది విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగడానికి, మెరుగైన గ్రేడింగ్ సాధించడానికి ఎంతో దోహదపడనుంది.

**తల్లిదండ్రుల విన్నపాలు – బోర్డు వివరణ:**

మరో మూడు ప్రశ్నల్లో కూడా తప్పులు ఉన్నాయని, వాటికి కూడా మార్కులు కలపాలని కొందరు తల్లిదండ్రులు బోర్డును కోరారు. అయితే, దీనిపై బోర్డు వర్గాలు స్పందిస్తూ.. ఆ మూడు ప్రశ్నల్లో ఎలాంటి పొరపాట్లు లేవని స్పష్టం చేశాయి. విద్యార్థి యొక్క సామర్థ్యాన్ని, సబ్జెక్టుపై ఉన్న పట్టును పరీక్షించేందుకు ప్రశ్నలను వివిధ కోణాల్లో అడగడం పరీక్షా విధానంలో భాగమేనని వివరించాయి. 7 మార్కులు అదనంగా కలపడంపై ఇప్పటికే డీఈవోలకు మార్గదర్శకాలు అందాయి. ప్రిన్సిపల్ వాల్యుయేషన్ సూచనలను అనుసరించి, జవాబు పత్రాలు మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు ఈ అదనపు మార్కులపై బోర్డు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# సంపాదకీయం

## చరిత్రాత్మక తీర్పుపై ఇంత అక్కసెందుకు?




న్యాయమూర్తికే ఇంత అన్యాయమా? బట్టకాల్చి ముఖంమీద పారేస్తారా? ఒక తప్పును సుప్రీంకోర్టు తప్పు అని తీర్పు చెబితే, దానిపై పార్లమెంట్‌లో ప్రభుత్వం మరో తీర్పు ఇవ్వడం న్యాయమా? మార్చి 31న లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి చేసిన ప్రసంగం రాజ్యాంగ వ్యతిరేకం. ఈ చర్చకు కేంద్రబిందువు జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి సల్వాజుడుం కేసులో ఇచ్చిన చరిత్రాత్మక తీర్పు. ఉపరాష్ట్రపతి పదవిపోటీలో సుదర్శన్‌రెడ్డి ఓడిపోవడం రాజ్యాంగ వ్యతిరేక సంఘటనేమీ కాదు, ఆయన రాజకీయ నాయకుడూ కాదు.సుప్రీంకోర్టు వేదిక నుంచి ఇద్దరు న్యాయమూర్తులతో కలిసి రాజ్యాంగ ధర్మాసన పరమైన తీర్పు ఇవ్వడమే నేరమా? పోనీ ఈ బెంచ్ తప్పుడు, అన్యాయ, రాజ్యాంగ వ్యతిరేక తీర్పు ఇచ్చిందా? కాదే. "సాయుధ పోరాటంలో పాల్గొనేందుకు మామూలు మనుషులను అనుమతించి, వారికి చంపే అధికారం ఇస్తారా? 'ఎదుటివారిని చంపేయండి' అంటూ ఆ ప్రభుత్వం ఆయుధాలు సమకూర్చడం రాజ్యాంగ విరుద్ధం" అనడం తప్పు అవుతుందా? రాజ్యాంగంలో ఎక్కడైనా ఇటువంటి విధానాలు ఉన్నాయా అని అడగడమే నేరమా?'నందిని సుందర్ వర్సెస్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం' కేసులో వెలువడిన ఈ తీర్పు రాజ్యాంగ పాఠాల్లో చెప్పుకోవలసినది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, జస్టిస్ ఎస్.ఎస్.నిజ్జర్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం, మావోయిస్టు తిరుగుబాటును ఎదుర్కోవడానికి రాష్ట్రం అనుసరించిన సల్వాజుడుం వ్యూహం రాజ్యాంగ వ్యతిరేకమా కాదా అనే అంశాన్ని పరిశీలించింది. 15 ఏళ్ల పాటు ఊరుకొని, కేవలం ఆయన ఉపరాష్ట్రపతి పదవికి పోటీ పడినందుకు ఎదురుదాడి మొదలైంది. నిన్న పార్లమెంట్‌లో కొందరు సభ్యులు "షేమ్..షేమ్" అంటూ ఉంటే... ఎవరికి 'షేమ్'? సిగ్గుపడవలసింది ఎవరు? ఆయనా, సుప్రీంకోర్టా, రాజ్యాంగ సూత్రాలా? రాజ్యాంగ అధికారాన్ని ఉపయోగించుకొని ఇచ్చిన ఒక తీర్పు విషయంలో ఒక న్యాయమూర్తిని పార్లమెంట్‌లో ఇలా అవమానించవచ్చా? అధికార విభజన సిద్ధాంతానికి, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ఇక అర్థం ఏమిటి?!మావోయిస్టులతో పోరాడేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం గిరిజన యువకులకు ఆయుధాలు ఇచ్చి, వారిని స్పెషల్ పోలీస్ ఆఫీసర్లుగా (ఎస్పీవో) నియమించడం సరైనది కాదు, అది సంవిధానమూ కాదు, విధానమూ కాదు.. ఇది మౌలిక రాజ్యాంగ సూత్రాలను, ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్నది అని సుప్రీంకోర్టు బెంచ్ స్పష్టం చేసింది. ఆ తీర్పులో నొక్కిచెప్పిన ప్రధానమైన అంశాలు ఇవీ: సాయుధ పోరాటంలో పాల్గొనేందుకు పౌరులకు రాష్ట్రం ఆయుధాలు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం. శిక్షణ లేని గిరిజన యువకులను ఎస్పీవోలుగా నియమించి, తుపాకులు ఇవ్వడం వారిని తీవ్రమైన ప్రమాదంలోకి నెట్టడమే. ఈ విధానం ఆర్టికల్ 14 (చట్టం ముందు సమానత్వం), ఆర్టికల్ 21 (జీవించే హక్కు, ఆత్మగౌరవం)లను ఉల్లంఘించింది. అంతర్గత భద్రతను నిర్వహించే బాధ్యత రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన భద్రతా బలగాలదే తప్ప, అమాయక పౌరులది కాదు. కాబట్టి, సల్వాజుడుం నిర్మాణాన్ని రద్దు చేసి, పౌరులకు పంపిణీ చేసిన ఆయుధాలను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ తీర్పులో కోర్టు ఆదేశించింది. రాజ్యాంగ న్యాయశాస్త్రంలో ఈ తీర్పును చట్టబద్ధపాలనకు (తీబశ్రీవ శీట శ్రీఖష) బలమైన ఉదాహరణగా పరిగణిస్తారు. పౌరులను ప్రమాదంలోకి నెట్టడం కాకుండా, వారిని రక్షించడమే ప్రభుత్వ ప్రధానబాధ్యత అని ఇది స్పష్టం చేసింది.సల్వాజుడుంతో సంబంధం ఉన్న వ్యక్తులపై జరిగిన హింసకు ఈ తీర్పే కారణమంటూ పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలు కొన్ని చట్టపరమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. రాష్ట్రం గతంలో అవలంబించిన రాజ్యాంగ విరుద్ధమైన విధానం వల్ల తలెత్తే పరిణామాలకు న్యాయవ్యవస్థను బాధ్యులను చేయగలమా? కార్యనిర్వాహక వ్యవస్థ తీసుకున్న చర్యలు రాజ్యాంగానికి లోబడి ఉన్నాయా లేదా అని పరీక్షించడం న్యాయవ్యవస్థ విధి. రాజ్యాంగ హామీలను ఉల్లంఘిస్తూ పౌరులను సాయుధులుగా మారుస్తున్నారని కోర్టు గుర్తించినప్పుడు జోక్యం చేసుకోవడం దాని బాధ్యత. న్యాయసమీక్ష (జీబఎఱషఱaశ్రీ తీవఙఱవష) అనేది ఒక భావజాలం కాదు; అది రాజ్యాంగబద్ధమైన పాలన యొక్క సారాంశం. తదనంతర హింసకు పూర్తిగా న్యాయస్థానం తీర్పే కారణమని ఆపాదించడం అంటే.. ప్రజాస్వామ్యంలో కోర్టుల పాత్రను వక్రీకరించడమే. తీర్పులపై చట్టపరమైన తర్కంతో కాక, సైద్ధాంతిక ప్రాతిపదికన దాడులు జరిగితే, అది రాజ్యాంగ హక్కులను కాపాడే సంస్థలపై ప్రజలకున్న నమ్మకాన్ని బలహీనపరుస్తుంది. సల్వాజుడుం కేసులో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఇచ్చిన తీర్పు ప్రభుత్వాన్ని ఏ మాత్రం బలహీనపరచలేదు; తిరుగుబాటుపై పోరాటం రాజ్యాంగ పరిమితులకు లోబడి మాత్రమే జరగాలని అది పునరుద్ఘాటించింది. హింసను పౌరులకు అప్పగించడానికి రాజ్యాంగం ఎన్నటికీ అనుమతించదు.ఒక రాజ్యాంగబద్ధమైన పదవికి పోటీపడిన కారణంగా ఒక రిటైర్డ్ జడ్జిని పక్షపాత వ్యక్తిగా ముద్రవేయడం సరికాదు. పైగా, ఒక న్యాయమూర్తి గతంలో పోషించిన రాజ్యాంగపరమైన పాత్రను వర్ణించడానికి వారు ఉపయోగించిన ఆ భాష మరీ అభ్యంతరకరమైనది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిపై 'అర్బన్ నక్సలైట్' అని ముద్రవేశారు. ఇది న్యాయసంస్థల గౌరవాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. అంతేకాక, భవిష్యత్తులో ఇదొక ఆందోళనకరమైన ఉదాహరణగా మారవచ్చు. అంతర్గత భద్రత, మానవ హక్కులు, ప్రభుత్వ అధికారాలపై ఉన్న రాజ్యాంగ పరిమితులకు సంబంధించి వెలువడిన ముఖ్యమైన తీర్పులలో సల్వాజుడుం తీర్పు ఒకటి. 'భద్రతా విధానాలు రాజ్యాంగ పరిమితుల పరిధిలోనే ఉండాలనీ, గిరిజన సంఘాలను సాయుధ పోరాట సాధనాలుగా మార్చకూడదనీ, పౌరులను రక్షించే బాధ్యత ప్రభుత్వం పైనే ఉంటుంది తప్ప, వారినే సైనికులుగా మార్చకూడదనీ' ఇది వివరించింది. అందుకే ఈ తీర్పును 'రాజ్యాంగ మానవతావాదానికి' (జశీఅర్‌ఱ్‌బఱశీఅaశ్రీ ఎబఎఅఱంఎ) మంచి ప్రతీకగా అభివర్ణిస్తారు.ఒక తీర్పుతో రాజకీయంగా విభేదించడం సబబే. కానీ, తన విధులను నిర్వర్తించినందుకు ఒక న్యాయమూర్తి రాజ్యాంగ నిబద్ధతను ప్రశ్నించడం ప్రజాస్వామ్య పరిమితులను దాటే ప్రమాదాన్ని తెస్తుంది. ఒక రాజ్యాంగబద్ధమైన రిపబ్లిక్‌లో, వ్యవస్థలు ఒకదానినొకటి బాధ్యతాయుతంగా విమర్శించుకోవాలి, అదే సమయంలో పరస్పర గౌరవాన్ని కూడా నిలుపుకోవాలి. భారతదేశ ప్రజాస్వామ్య బలం ఎన్నికల రాజకీయాల్లో మాత్రమే కాదు, రాజ్యాంగాన్ని సమున్నతంగా నిలపటంలోనూ, దాన్ని నిరంతరం రక్షించే న్యాయస్థానాలలోనూ ఉంటుందని అర్థం చేసుకోవాలి.

**మాడభూషి శ్రీధర్**

## ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో ఘనంగా

# డా బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు

**సామాజిక న్యాయం కోసం భరీగీసి కొట్లాడిన జన నేత బాబు జగ్జీవన్ రామ్**

**ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** :యదాద్రి భువంగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూలమాలతో ఆయన విగ్రహాని నివాళి అర్పించి అనంతరం నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం వారి అభ్యున్నతి కోసం డా.బాబూ జగ్జీవన్ రామ్ ఎన్నో సేవలు చేశారని ఈ దేశంలో అనేక సంస్కరణలకు నాంది పలికింది జగజ్జీవన్ రామ్ నని శాసనసభ్యుడిగా మంత్రిగా కేంద్రమంత్రిగా 50 ఏళ్ల పాటు ప్రజా ప్రతినిధిగా అనేక శాఖలకు మంత్రిగా పనిచేసి ప్రతీ శాఖకు వన్నె తెచ్చిన గొప్ప రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు. అట్టడుగు వర్గాల్లో పుట్టి దేశ ప్రధాన మంత్రి స్థాయికి వెళ్ళవలసిన వ్యక్తి ఉపప్రధానిగానే మిగిలి పోవడానికి ప్రధాన కారణం ఆయన దళితుడు అవ్వటమేనని నేటికి బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ఇవ్వకపోవడం బాధాకరమని ఆయనకు భారతరత్న ప్రకటించి నిజమైన నివాళులు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల పల్లి భారత్ గౌడ్, యాదగిరి గుట్ట 2వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ బూడిద మధు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మి నారాయణ మాదిగ, ఎంఆర్పిఎస్ మండల అధికార ప్రతినిధి వద్దిగాళ్ల రాజు మాదిగ, ఎంఆర్పిఎస్ పట్టణ అధ్యక్షులు బూడిద సింహాద్రి మాదిగ, దళిత సంఘాల నాయకులు గ్యాద పాక బాలనర్సయ్య, మేడి శివ కుమార్, కొన్నే సంజీవ, డప్పు వీర స్వామి, బిసి నాయకులు దండ్ల వెంకటయ్య, అంకం రాజు, పల్లపు రాములు, గ్యాస్ ఆనంద్, మునిసిపల్ సిబ్బంది జంగా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోనియుడు బాబు జగ్జీవన్ రామ్**

**నల్ల చంద్ర స్వామి మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆత్మకూరు(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో భారత మాజీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూలమాలతో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించి అనంతరం ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం వారి అభ్యున్నతి కోసం డా.బాబూ జగ్జీవన్ రామ్ ఎన్నో సేవలు చేశారని ఈ దేశంలో అనేక సంస్కరణలకు నాంది పలికింది జగజ్జీవన్ రామ్ అని అన్నారు. శాసనసభ్యుడిగా మంత్రిగా కేంద్రమంత్రిగా 50 ఏళ్ల పాటు ప్రజా ప్రతినిధిగా అనేక శాఖలకు మంత్రిగా పనిచేసి ప్రతీ శాఖకు వన్నె తెచ్చిన గొప్ప రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు. అట్టడుగు వర్గాల్లో పుట్టి దేశ ప్రధాన మంత్రి స్థాయికి వెళ్ళవలసిన వ్యక్తి ఉపప్రధానిగానే మిగిలి పోవడానికి ప్రధాన కారణం ఆయన దళితుడు అవ్వటమేనని నేటికి బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ఇవ్వకపోవడం బాధాకరమని ఆయనకు భారతరత్న ప్రకటించి నిజమైన నివాళులు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల కన్వీనర్ మందుల లింగ స్వామి మాదిగ ఎమ్మార్పియస్ మండల కో కన్వీనర్ మందుల విజయ్ మాదిగ, సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ, పట్టణ నాయకులు వేముల నర్సింగ్ రావ్ మాదిగ, కనుకుంట్ల మహేష్ మాదిగ, కొంగరి విద్యాసాగర్ మాదిగ, ఇంజమూరి రమేష్ మాదిగ, బీసీ సంఘం నాయకులు గడ్డం వీరాస్వామి గౌడ్, తవిటి రాజు ముదిరాజు, మైనార్టీ సంఘం నాయకులు మజీద్, గడ్డం గణేష్, రవి, వెంకటయ్య మాదిగ, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు జిల్లా కలెక్టర్ హరిత





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో విద్యారంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. జిల్లాలోని కాగజ్ నగర్ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం స్థాపన కోసం ప్రతిపాదించిన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలోనూ అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని, ఇందులో భాగంగా స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, విద్యాలయం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమాజ సవరణ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రం నం.62 ను సందర్శించి బూత్ స్థాయి అధికారితో పనుల నిర్వహణపై సమీక్షించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని, నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు ఫారం 6, 7, 8 ల ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పష్టమైన ఓటరు జాబితా తయారీలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల తరపున నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం రహదారులు భవనాల శాఖ అతిథి గృహాన్ని సందర్శించి ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కొరకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. ఈఎస్ఐ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రి వార్డులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది ఆసుపత్రిలో లేకపోవడంతో తగు చర్యల నిమిత్తం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# హైదరాబాద్ కూకట్‌పల్లిలో అమానుషం.. మతాంతర వివాహం చేసుకున్న భార్యపై నలుగురు ఉన్మాదులను ఉసిగొల్పిన భర్త !




**హైదరాబాద్ పల్స్ న్యూస్ ఏప్రిల్ 05, కూకట్పల్లి :** మతాంతర వివాహం చేసుకున్న భార్యపై తన స్నేహితులతో కలిసి భర్త గ్యాంగ్ రేప్కు పాల్పడ్డాడు. ఓ యువతి కూకట్పల్లిలో తన తల్లితో కలిసి నివసిస్తున్నది. వారికి తమ ఇంటి వద్దనే ఒక షాపు ఉంది. సంవత్సరం క్రితం నవాజ్ అనే యువకుడు ఈ షాప్ అద్దెకు కావాలని వచ్చాడు. షాపు అద్దెకు తీసుకున్న ఇతను క్రమంగా ఆ యువతితో ప్రేమలో పడ్డాడు. తాను హిందూ మతంలోకి మారానని యువతిని నమ్మించిన అతను... ఆమెను గతేడాది జులైలో పెండ్లి చేసుకున్నాడు. తర్వాత భార్యతో కలిసి పంజాగుట్టకు మకాం మార్చాడు. తాను మతం మారలేదని చెప్పి భార్యను మతం మార్పించి పేరు మార్చాడు. ఒక రోజు పార్టీ పేరుతో తన స్నేహితులు మునావర్, షారుఖ్, ఇస్మాయిల్, ఇర్ఫాన్, సమీర్ను ఇంటికి తీసుకువచ్చాడు. కూల్ డ్రింక్స్లో మత్తుమందు కలిపి భార్యకు ఇచ్చాడు. తర్వాత అందరూ కలిసి యువతిపై అత్యాచారానికి పాల్పడ్డారు. పెండ్లి చేసుకున్న తర్వాత నవాజ్.. తన తల్లి నుంచి రూ.16 లక్షలు నగదు తీసుకున్నాడని, తర్వాత ఒక ప్లాట్ కూడా రాయించుకున్నాడని బాధితురాలు ఆరోపించింది. నవాజ్ హవాలా వ్యాపారం చేస్తుంటాడని పోలీసులకు తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు జీరో ఎఫ్ఐఆర్ చేసిన కూకట్పల్లి పోలీసులు.. కేసును పంజాగుట్ట పోలీసుస్టేషన్ కు బదిలీ చేశారు

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక



# ఎద్దులు, దున్నపోతులపై ట్యాక్స్: ఒక్కో పశువుపై రోజుకు 30 రూపాయలు.. పాకిస్థానా మజాకా..!

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05 : జుట్టుపై పన్ను వేయటం విన్నాం.. ఇప్పుడు పశువులపై పన్ను వేయటం చూస్తున్నాం. అవును.. దున్నలు, ఎద్దులు, ఆవులు, గేదెలపై పన్నులు వేస్తోంది పాకిస్థాన్ దేశం.. అవును.. నిజం.. అమ్మతోడు.. ఆర్థిక కష్టాలతో కుస్తీలు పడుతున్న పాకిస్థాన్ దేశం.. డబ్బుల కోసం కొత్త కొత్త పన్నులు వేస్తుంది. ఇందులో భాగంగా ఎద్దులు, దున్నపోతులపై పన్ను వేసింది. ఒక్కో ఎద్దు, దున్నపోతుపై రోజుకు 30 రూపాయలు (పాకిస్థాన్ కరెన్సీలో) కట్టాలని అక్కడి రైతులను ఆదేశించింది. పశువులపై పన్నులు ఏంట్రా అంటే.. శుభ్రత, పరిశుభ్రత.. పశువుల ఉత్పత్తి పెంచటం కోసం అంటూ నంగనాచి కబుర్లు చెబుతుందంట.. మొత్తాన్ని పన్నులు వేయటానికి కారణం ఏంటంటే.. పాకిస్థాన్ దివాళా తీసింది.. డబ్బుల కోసం రకరకాలుగా పన్నులు వేయటం మొదలుపెట్టింది అనేది అసలు విషయం.. ఇంతకీ దున్నలు, ఎద్దులపై పన్నుల మేటర్ పూర్తి వివరాలు తెలుసుకుందామా..

**పాకిస్థాన్ ఆర్థిక కష్టాలు ఇప్పుడు ఏ స్థాయికి చేరాయంటే..**

అక్కడి నేతలు మనుషుల మీద పన్నులు వేసి విసిగిపోయి, చివరకు నోరులేని పశువుల మీద పడ్డారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన పాక్ ప్రభుత్వం.. తాజాగా పంజాబ్ ప్రావిన్స్‌లో ఒక వింత పన్నును ప్రవేశపెట్టింది. అదే 'గోబర్ ట్యాక్స్' అంటే గేదె పేడ మీద పన్ను అనమాట. అవును మీరు విన్నది నిజమే! పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలో ఇకపై ఒక్కో గేదె లేదా ఆవు వేసే పేడపై రోజుకు 30 పాకిస్థానీ రూపాయలు పన్ను చెల్లించాల్సిందే. దేశం దివాళా తీసి, ఐఎంఎఫ్ అప్పుల కోసం అల్లాడుతున్న వేళ.. ఇలా పేడ మీద కూడా ఆదాయం వెతుక్కోవడం పాక్ పాలకుల ఆర్థిక తెలివితేటలకు నిదర్శనమంటూ సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి.'సుత్రా పంజాబ్' అంటే పరిశుభ్రమైన పంజాబ్ అనే అందమైన పేరుతో ఈ కొత్త వసూళ్లను పాక్ ప్రభుత్వం మొదలుపెట్టింది. లాహోర్‌లోని హర్బన్స్‌పురా, గుజ్జర్‌పురా వంటి ప్రాంతాల్లోని 168 పశువుల కాలనీలను టార్గెట్ చేస్తూ.. ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఈ పేడను సేకరించి బయో గ్యాస్, విద్యుత్, సేంద్రియ ఎరువులుగా మారుస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. ప్రజలు మాత్రం దీన్ని పేడ పన్నుగానే చూస్తున్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకుతుండటంతో బతుకు భారమైన పాక్ ప్రజలకు ఇప్పుడు పశువుల పేడ కూడా ఒక ఖర్చుగా మారడం కొత్త కష్టాలను తెచ్చిపెడుతోంది.మరోవైపు.. ఇరాన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడంతో, పాకిస్థాన్ ప్రభుత్వం కేవలం నెల వ్యవధిలోనే రెండోసారి పెట్రోల్ ధరలను పెంచేసింది. పెట్రోల్ ధర 42.7 శాతం పెరిగి 458 పాకిస్థానీ రూపాయలకు చేరగా, డీజిల్ ధర ఏకంగా 54.9 శాతం పెరిగి 520 పాకిస్థానీ రూపాయలకు చేరుకుంది. అమెరికా-ఇరాన్ యుద్ధం వల్ల అంతర్జాతీయ మార్కెట్ అదుపు తప్పింది..




ధరలు పెంచక తప్పలేదని పాక్ పెట్రోలియం మంత్రి అలీ పర్వైజ్ మాలిక్ చేతులెత్తేశారు. ఒకపక్క యుద్ధ భయాలు, మరోపక్క సప్లై చైన్ దెబ్బతినడం పాక్ ఆర్థిక వ్యవస్థను ఊపిరి ఆడకుండా చేస్తున్నాయి.ఇలాంటి క్లిష్ట సమయంలో ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రభుత్వం సూక్ష్మ స్థాయి పన్నులపై ఆధారపడుతోంది. స్ట్రైట్ ఆఫ్ హార్ముజ్ వంటి కీలక సముద్ర మార్గాల్లో ఇరాన్ ఉద్రిక్తతలు పెరిగితే.. దిగుమతులపై ఆధారపడే పాకిస్థాన్ పరిస్థితి ఇంకా ఘోరంగా మారనుందని ఈ పరిస్థితుల ద్వారా తెలుస్తోంది. అప్పులు కట్టడానికి కొత్త అప్పులు వెతుక్కుంటున్న పాక్ ప్రభుత్వం.. చివరికి గేదె పేడను కూడా వదలకుండా ట్యాక్స్‌లు వేయడం చూస్తుంటే, ఆ దేశం ఎంతటి ఆర్థిక ఎమర్జెన్సీలో ఉందో తెలుస్తోంది. అయితే ఈ పేడ టాక్స్ ఎంతవరకూ ఫలిస్తుందనే వేచి చూడాల్సిందే మరి.

# పద్మశాలిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

## పద్మశాలి కార్పోరేషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలి

## అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, స్టేట్ బ్యూరో :** పద్మశాలీలు రాజకీయంగా పూర్తిగా వెనుకబడినారని, ప్రభుత్వాలు రాజకీయ ప్రాధాన్యత కల్పించి చైతన్యవంతం చేయాలని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి అన్నారు. కరీంనగర్ లో పద్మశాలి జిల్లా సంఘం, పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలని వెనుకబడిన పద్మశాలీలు రాజకీయాలకు రావడం జరిగిందని, వారికి సరైన గుర్తింపు లేకపోవడంతో చట్టసభల్లో ప్రాధాన్యత కోల్పోతున్నారని వారన్నారు. సమాజంలో ఎంతో సంఖ్యాబలం ఉన్నప్పటికీ రాజకీయంగా కొన్ని వర్గాలకు చెందిన నాయకులు అనగ తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశాలీలు ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం అందరిపై ఉందని, రాజకీయ చైతన్య సదస్సులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కొన్ని వర్గాలు పద్మశాలీలపై వివక్ష చూపడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ ఏర్పాటు అయితే పద్మశాలీలకు రాజకీయంగా రాణించే అవకాశం ఉంటుందన్నారు. రాజకీయ అవకాశాలను ఎవరికి వారే పెంపొందించుకోవాలని, పాదరసం లాంటి గుణం కలిగిన పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. నాటి రాజకీయ నాయకుల స్ఫూర్తితో రాజకీయ చైతన్య వారసత్వాన్ని పద్మశాలీలు పునికి పుచ్చుకోవాలన్నారు. రాబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పునర్విభజన వల్ల స్థానాలు పెరిగే అవకాశం ఉన్నాయన్నారు. వాటిని పద్మశాలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజకీయాల్లో ఆసక్తిగల వారు ఇప్పటినుండే ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. పద్మశాలీలు సంఘటితంగా వేదికలను ఏర్పాటు చేసుకొని క్షేత్రస్థాయిలో ప్రజల ఆదరాభిమానాలు పొందాలన్నారు. కార్పొరేషన్ చైర్మన్ ల నియామకం ప్రభుత్వం వెంటనే చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాలనలో పద్మశాలిలకు ప్రాధాన్యత కల్పించాలని వారన్నారు. అనంతరం ఉమ్మడి జిల్లాలో గెలుపొందిన మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్, ఉప సర్పంచ్ లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి జిల్లా సంఘం అధ్యక్షుడు మెతుకు సత్యం అధ్యక్షత వహించగా, జిల్లా పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ అధ్యక్షుడు స్వర్గం మల్లేశం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు, అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షుడు బోల్ల శివశంకర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పోరండ్ల కిషన్, ఆర్వీఎం హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ చాట్ల శ్రీధర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు గుంటుక రూప, అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం కార్యదర్శి గౌరిట్యాల సమత, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు వాసాల రమేష్, అఖిలభారత పద్మశాలి సంఘం కోశాధికారి కొక్కుల దేవేందర్, కార్యదర్శి బొద్ద తిరుపతి, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వోల్లాల కృష్ణహరి, జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షులు మామిడాల సురేందర్, జిల్లా శిశు, సంక్షేమ శాఖ అధికారి మార్త సరస్వతి, ట్రాన్స్కో ఎస్సీలు గంగాధర్, రవీందర్, మున్సిపల్ చైర్మన్లు జిందం కల, వడ్నాల శ్రీనివాస్, కటకం రవీందర్, వేముల నాగలక్ష్మి, జిల్లా నాయకులు చేరాల మల్లికార్జున్ దేవ్, వేముల విష్ణుమూర్తి, వోడ్నాల రవీందర్, మార్త ప్రకాష్,రుద్రరాజు, జక్కని సంజీవ్, దాస సురేష్, అల్లభద్రయ్య, ఇప్పనపల్లి సాంబయ్య వేముల చంద్రశేఖర్, స్వర్గము నర్సయ్య, జక్కని ప్రభాకర్, దికొండ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు వాసాల రమేష్ చొప్పరి జయశ్రీ, వేముల కవితా చంద్రశేఖర్, తేల లక్ష్మీరమేష్, మాసం గణేష్, దేవసాని సరస్వతి, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.



# కాగజ్‌నగర్ స్పార్ష్ సోషల్ ఫౌండేషన్ రేవతి సునీల్ కుమార్‌కు నారీ శక్తి అవార్డు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** సమాజంలో మహిళల సాధికారతకు కృషి చేస్తున్న కాగజ్‌నగర్‌కు చెందిన స్పార్ష్ సోషల్ ఫౌండేషన్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న శ్రీమతి రేవతి సునీల్ కుమార్ కి జె కె ఆర్గనైజేషన్ అందజేసే ప్రతిష్ఠాత్మకమైన "నారీ శక్తి అవార్డు 2026" లభించింది. మహిళల అభివృద్ధి, సామాజిక మార్పు మరియు సేవా కార్యక్రమాలలో ఆమె చూపించిన అంకితభావం, నాయకత్వం ఈ అవార్డు సాధనకు ప్రధాన కారణమైంది. ఈ అవార్డు కార్యక్రమంలో వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను మాత్రమే కాకుండా, వారి సంకల్పం, పట్టుదల మరియు సమాజంపై చూపుతున్న ప్రభావాన్ని గుర్తించి సత్కరించారు. శ్రీమతి రేవతి సునీల్ కుమార్ స్పార్ష్ సోషల్ ఫౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, మహిళల సాధికారత, విద్యా అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఎమర్జింగ్ లీడర్స్ నుండి చేంజ్ క్యాటలిస్ట్స్ వరకు, ప్రతి విజయం వెనుక ఉన్న కృషి మరియు నిబద్ధతను ఈ అవార్డులు ప్రతిబింబిస్తున్నాయి. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో ముందడుగు వేసే వ్యక్తులను ప్రోత్సహించడం ద్వారా ఈ అవార్డులు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా స్పార్ష్ సోషల్ ఫౌండేషన్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు రేవతి గారిని అభినందిస్తూ, ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ అవార్డు ద్వారా సంస్థకు మరింత గుర్తింపు రావడంతో పాటు, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు ప్రేరణ లభిస్తుందని పేర్కొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం జిల్లా కలెక్టర్ హరిత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.హరిత మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని తెలిపారు. స్వాతంత్ర సమరయోధుడిగా, సమాజ సంస్కర్తగా ఆయన చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

# కెసిఆర్ క్యాంప్ ఆఫీస్ పై దాడిని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 05, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : గజ్వేల్ నియోజకవర్గంలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాలు తీవ్రమైన దాడి చేసి అద్దాలు ఫర్నిచర్ ధ్వంసం చేయడాన్ని ఆత్మకూరు (ఎం) మండల బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ....గత రెండున్నర సంవత్సరాలలో అభివృద్ధి, ఇచ్చిన హామీలు మరిచి కెసిఆర్ కుటుంబం పై మరియు పార్టీ ఆఫీసులపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం మంచి పద్ధతి కాదాని అన్నారు. 14ఏండ్లు సుదీర్ఘ పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు కాబట్టి ఇవాళ తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యిండు అదే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అయితే ఈ రేవంత్ రెడ్డి ని ఎవడు దేకపోతుండే రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ప్రతి ఒక్క ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కెసిఆర్ ఫోటో పెట్టి దండం పెట్టుకోవాల్సిందిగా హితవు పలికారు. పరిపాలన చేతకాక తెలంగాణ ప్రజలను, సమస్యలను, అభివృద్ధిని గాలికి వదిలేసి ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్ము లేక కేవలం కేసీఆర్ కుటుంబం పై మరియు బిఆర్ఎస్ పార్టీ పై అక్కసుతో కాలయాపన చేయడం ఈ రేవంత్ రెడ్డి చేతకానితనానికి నిదర్శనం అని అన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ హయాంలో ఎంతోమంది విద్యార్థులు నిర్దాక్షిణ్యంగా బలయ్యారు అదే కేసీఆర్ 14 ఏళ్లు శాంతియుతంగా పోరాటం చేసి కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడు అని నినదించి తెలంగాణ సాధించారు. తస్మాత్ జాగ్రత్త కాంగ్రెస్ గుండాల్లారా బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లపై దాడి చేయడం కార్యకర్తలను కేసులతో ఇబ్బంది పెట్టడం లాంటివి చేస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే ప్రసక్తి లేదు ఇంక రెండేళ్లు మాత్రమే మీ ఆటలు తర్వాత 30 సంవత్సరాల వరకు కాంగ్రెస్ అడ్రస్ గల్లంతవుతుందనే అక్కసుతో ఉన్న మీకు కెసిఆర్ క్యాంప్ ఆఫీసులో ఆయన ఫోటో ఉంటే వచ్చిన నొప్పి ఏంటి అని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, లోడి శ్రీనివాస్ గౌడ్, రంగ సత్యనారాయణ గౌడ్, నాతి



రాజు గౌడ్, గట్టు శంకర్, వార్డు మెంబర్ విశాల్, కోరే బీరప్ప, మజ్జిగ రాంబాబు, బూడిద వెంకన్న, లోడి మధు, కదిరే దశరథ, కొమ్మరాజుల శ్రీను, పంజాల రాజు, మల్ల క్రాంతి నాతి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.